మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL
సంపుటి : 09 సంచిక : 95 పేజిలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం- 07 - ఏప్రిల్ - 2025

### సామాన్యుడి ఇంట సన్నబియ్యంతో
# భోజనం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- సారపాకలో ఓ సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంటికి విచ్చేసిన ముఖ్యమంత్రి
- ఆ గ్రామస్తుడి ఇంట సహపంక్తి భోజనం
- పేదవాడి కళ్లల్లో ఆనందం చూశానంటూ ట్వీట్






తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బూర్గంపాడు మండలంలో ఉన్న సారపాకలో పర్యటించారు. ఈ సందర్భంగా, ఆయన సన్నబియ్యం పథకం ద్వారా లబ్ధి పొందిన ఒక వ్యక్తి ఇంటికి విచ్చేశారు. సన్నబియ్యంతో వండిన భోజనం చేశారు.

### తమిళనాడుకు నిధులపై
# స్టాలిన్‌కు మోదీ కౌంటర్

నిధుల కేటాయింపుపై స్పష్టీకరణ
గతంతో పోలిస్తే తమిళనాడుకు మూడు రెట్లు ఎక్కువ నిధులు ఇస్తున్నామని వెల్లడి
బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు.
"కొందరు కారణం లేకుండానే ఎప్పుడూ ఏడుస్తూ ఉంటారు"




తమిళనాడులోని రామేశ్వరంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. కేంద్ర ప్రభుత్వం తమిళనాడుకు భారీగా నిధులు కేటాయిస్తోందని, గత ప్రభుత్వంతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ నిధులు ఇచ్చామని మోదీ స్పష్టం చేశారు. "కొందరు కారణం లేకుండానే ఎప్పుడూ ఏడుస్తూ ఉంటారు" అంటూ స్టాలిన్ సహా ఇతర పార్టీల నేతలపై మోదీ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

### మన్యం జిల్లాలో డిప్యూటీ సీఎం
# పవన్ పర్యటన

అడవి తల్లి బాట' పేరుతో గిరిజన గ్రామాల్లో పూర్తి స్థాయిలో రహదారులను అభివృద్ధి




- ★ గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం 'అడవి తల్లి బాట' పేరుతో పవన్ పర్యటన
- ★ ఈనెల 7 నుంచి అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండు రోజులు పాటు జరగనున్న పర్యటన
- ★ రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి, ఎకో టూరిజంకు ఉన్న అవకాశాలపై చర్చిస్తారు.

అమరావతి : గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం సరికొత్త కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతోంది. 'అడవి తల్లి బాట' పేరుతో

### రాష్ట్ర ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు
# తెలిపిన చంద్రబాబు, పవన్

- శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- రామరాజ్య పాలన ఆవిష్కృతం దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని వెల్లడి
- రాముడి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ప్రార్థిస్తున్నాని పవన్ తెలిపారు.
- శ్రీ రాముడు పట్టాభిషిక్తుడిగా ప్రజలకు ఆదర్శంగా నిలిచాడని మంత్రి నారా లోకేశ్ స్పష్టం




అమరావతి : ప్రజల మాటకు విలువనిచ్చిన పాలనతో ఆనాడే ప్రజాస్వామ్య ప్రాధాన్యతను తెలియజేసాడు శ్రీ రామచంద్రుడని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామనవమి శు భాకాంక్షలు తెలిపారు. పాలకుడు ఎప్పుడూ ప్రజలకు ఆదర్శనీయుడుగా

### అమరావతి సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ ప్రతిపాదనలో కదలిక




స్టార్టప్ ఏరియాగా సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ నిర్మాణం
ఇటీవలే రాజధానిలో పర్యటించిన సింగపూర్ ప్రతినిధులు

అమరావతి : రాజధాని అమరావతి స్టార్టప్ ఏరియాగా సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ నిర్మాణంపై మళ్లీ కార్యాచరణ ప్రారంభమైంది. ఇటీవలే సింగపూర్ ప్రతినిధులు రాజధానిలో పర్యటించడంతో సీబీడీపై మళ్లీ

# వక్ఫ్ సవరణ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర




వక్ఫ్ (సవరణ) బిల్లు-2025కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం- ఇకపై చట్టంగా వక్ఫ్ బిల్లు
ఏ ఒక్కరి మత విశ్వాసాలను దెబ్బతీయటం ప్రభుత్వం ఉద్దేశం కాదని కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు.

ఢిల్లీ: వక్ఫ్ సవరణ బిల్లు-2025కు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోద ముద్ర వేశారు. దీంతో వక్ఫ్ సవరణ బిల్లు చట్టంగా మారింది. ముసల్మాన్ వక్ఫ్ రద్దు బిల్లు- 2025కు కూడా ముర్ము ఆమోదాన్ని తెలిపారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ కేంద్రం శనివారం రాత్రి ఓ ప్రకటనను విడుదల చేసింది.

### నీటి పంచాయతీ..
### అధికారులతో ఉత్తమ్ కీలక భేటీ




- తెలుగు రాష్ట్రాల మధ్య జల జగడం నడుస్తోంది.
- ఆ క్రమంలో మరికొద్ది రోజుల్లో ఈ అంశం సుప్రీంకోర్టులో విచారణకు రానుంది.
- ఈ నేపథ్యంలో ఈ విషయంపై భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు, ఉన్నతాధికారులతో సమావేశమై చర్చించారు.

### కంచె గచ్చిబౌలి భూములపై
# కేటీఆర్ సంచలన లేఖ..

పర్యావరణ ప్రేమికులు, ప్రజలకు కేటీఆర్ బహిరంగ లేఖ

- పర్యావరణవేత్తలు, ప్రముఖులు, తెలంగాణ ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు.
- విద్యార్థుల పోరాటంపై కాంగ్రెస్ ప్రభుత్వం అపవాదులు వేస్తోందని మండిపడ్డారు.
- భవిష్యత్ తరాలకు అందించేందుకు వారు చేసి పోరాటానికి దేశవ్యాప్తంగా మద్దతు లభించిందని చెప్పుకొచ్చారు.




హైదరాబాద్: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థుల అపూర్వ పోరాటాన్ని తక్కువ చేసి చూపించే కుట్ర చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసీఆర్ అన్నారు. విద్యార్థుల పోరాటంపై కాంగ్రెస్ ప్రభుత్వం అపవాదులు వేస్తోందని మండిపడ్డారు. కంచె గచ్చిబౌలి భూములను శాశ్వతంగా కాపాడుకుందామని కేటీఆర్ పిలుపునిచ్చారు. యూనివర్శిటీ తరలింపు, ఏకో

హెచ్‌సీయూ విద్యార్థుల పోరాటాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ చేసి చూపాలన్న కుట్రతో అనేక అపవాదులు వేస్తోందని ఎమ్మెల్యే కేటీఆర్ ఆరోపించారు. నిస్వార్థమైన విద్యార్థి-ప్రజా పోరాటాలు ఎప్పటికైనా విజయం సాధిస్తాయని ఆయన చెప్పారు.

### మోదీ, అమిత్ షా అనుమతి లేకుండా బండి సంజయ్ టిఫిన్ కూడా చెయ్యరు




- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.
- కేంద్రమంత్రికి కౌంటర్ ఇస్తూ మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అనుమతి లేకుండా కేంద్ర మంత్రి బండి సంజయ్ కనీసం

## రాష్ట్ర ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు, పవన్

మొదటి పేజి తరువాయి

వాడవాడలా జరిగే నవమి వేడుకలు గ్రామాల్లో కొత్త శోభను ఆవిష్కరించాలని కోరుకుంటున్నారు. ఆ సీతారాముల దయతో ఇంటిల్లిపాది ఆనంద ఆరోగ్యాలతో చల్లగా ఉండాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్: రాష్ట్ర ప్రజలందరికీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. సకల ప్రాణికోటికి హితవు కలిగించే సాధుమూర్తి శ్రీరాముడు అని కొనియాడారు. ఒక నాయకుడు ఎంత నిబద్ధతతో పాటించాలో రాముడి నుంచి గ్రహించాలని సూచించారు. కలియుగంలోనూ రామ నామం వాడవాడలా మార్మోగుతోందని దుష్ట పాలనకు ప్రజలు ధర్మబద్ధంగా చరమగీతం పాడారని తెలిపారు. రాముడి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ప్రార్థిస్తున్నాని పవన్ తెలిపారు. రామరాజ్య పాలన ఆవిష్కృతం దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. మంత్రి నారా లోకేశ్: ధర్మబద్ధ జీవనానికి నిలువెత్తు నిదర్శమైన శ్రీ రాముడు పట్టాభిషిక్తుడిగా ప్రజలకు ఆదర్శంగా నిలిచాడని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ధర్మమార్గంలో నడిచినవారికి శ్రీరాముడు ఎల్లప్పుడూ తోడుగా ఉంటాడని అన్నారు. శ్రీరామ నవమి అందరికీ సుఖ సంతోషాలను, ఆరోగ్యాన్ని అందించాలని, శ్రీరామ చంద్రమూర్తి దయ కుటుంబంపై ఉండాలని మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు.

## మన్యం జిల్లాలో డిప్యూటీ సీఎం పవన్ పర్యటన

మొదటి పేజి తరువాయి

రహదారులను అభివృద్ధి చేసేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈనెల 7 నుంచి అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండు రోజులు పాటు పర్యటించనున్నారు. ఈ నెల 7వ తేదీ ఉదయం విశాఖపట్నం విమానాశ్రయం నుంచి నేరుగా అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగూడ మండలం పెదపాడు గ్రామానికి చేరుకుంటారు. పెదపాడు గ్రామంలోని గిరిజన ఆవాసాలను సందర్శించడంతోపాటు అడవి తల్లి బాట పేరిట చేపట్టే రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి అక్కడే బహిరంగ సభలో పాల్గొంటారు. ఉడెన్ బ్రిడ్జికి ప్రారంభోత్సవం: ఏప్రిల్ 8వ తేదీ ఉదయం అరకు మండలం, సుంకరమిట్ట చేరుకుని అక్కడ నిర్మించిన ఉడెన్ బ్రిడ్జికి ప్రారంభోత్సవం చేస్తారు. అక్కడి నుంచి విశాఖపట్నం ఇందిరాగాంధీ జూలాజికల్ పార్కుకు చేరుకుంటారు. అక్కడ ఎకో టూరిజంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి, ఎకో టూరిజంకు ఉన్న అవకాశాలపై చర్చిస్తారు.

## తమిళనాడుకు నిధులపై స్టాలిన్‌కు మోదీ కౌంటర్

మొదటి పేజి తరువాయి

కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని, తమిళనాడును విస్మరిస్తోందని స్టాలిన్ చేసిన ఆరోపణలను ఆయన పరోక్షంగా తిప్పికొట్టారు. గత దశాబ్దంలో తమిళనాడు అభివృద్ధికి కేంద్రం భారీగా నిధులు కేటాయించిందని, రైల్వే ప్రాజెక్టులకు నిధులు గణనీయంగా పెంచామని మోదీ వివరించారు. తమిళనాడు అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. కేంద్రం తమకు నిధులు ఇవ్వడం లేదని స్టాలిన్ చేస్తున్న ఆరోపణలను మోదీ ఖండించారు. అభివృద్ధి చెందిన భారతదేశంలో తమిళనాడు పాత్ర చాలా గొప్పదని అన్నారు. తమిళనాడు ఎంత బలంగా ఉంటే భారతదేశం అంత వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. తమిళనాడు అభివృద్ధికి నిధుల కేటాయింపుపై స్పష్టతనిచ్చారు. గత ప్రభుత్వంతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ నిధులు కేటాయించినట్లు తెలిపారు. దశాబ్ద కాలంలో కేంద్ర ప్రభుత్వం తమిళనాడు అభివృద్ధికి గతంలో కంటే మూడు రెట్లు ఎక్కువ నిధులు కేటాయించిందని మోదీ పేర్కొన్నారు. 2014కు ముందు రైల్వే ప్రాజెక్టుకు ఏటా రూ.900 కోట్లు మాత్రమే వచ్చేవని, ఈ ఏడాది తమిళనాడు రైల్వే బడ్జెట్ రూ.6,000 కోట్లకు పైగా ఉందని అన్నారు. భారత ప్రభుత్వం ఇక్కడ 77 రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తోందని, ఇందులో రామేశ్వరంలోని రైల్వే స్టేషన్ కూడా ఉందని ఆయన తెలిపారు.

## సామాన్యుడి ఇంట సన్నబియ్యంతో భోజనం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

వారి జీవన పరిస్థితులు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ అనుభవంపై సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియాలో స్పందించారు. పేదవాడి ఇంట కంచంలో సన్నబియ్యం... కళ్లల్లో ఆనందం... స్వయంగా రుచిచూశానని భావోద్వేగభరితంగా వివరించారు. సారపాకలో... స్వయంగా లబ్ధిదారుల ఇంట సహపంక్తి భోజనం చేసి పథకం అమలును స్వయంగా పరిశీలించానని వెల్లడించారు. అంతకు ముందు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలంలో జరిగిన సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. అక్కడ ఆయన స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు.

## నీటి పంచాయతీ.. అధికారులతో ఉత్తమ్ కీలక భేటీ

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్, ఏప్రిల్ 06: తెలుగు రాష్ట్రాల మధ్య జల జగడం రోజూ రోజుకు తీవ్రతరమవుతోంది. అలాంటి తరుణంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. అందులోభాగంగా తెలంగాణకు నీటి విషయంలో జరుగుతోన్న అన్యాయంపై కృష్ణా ట్రిబ్యునల్‌లో వాదనలు వినిపించాలని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌కు భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ఆదివారం హైదరాబాద్‌లోని జలసౌధలో న్యాయ నిపుణులు, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో సమావేశమై.. ఆ యా అంశాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చర్చించారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటా, ఏపీతో వివాదాలపై సుప్రీంకోర్టులో వినిపించాల్సిన వాదనలపై ఈ సమావేశం వేదికగా చర్చ జరిగింది. ఈ సమావేశానికి నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ తదితరులు హాజరయ్యారు. మరోవైపు ఈ అంశంపై ఏప్రిల్ 15, 16, 17 తేదీల్లో సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. ఈ విచారణలో ప్రస్తావించాల్సిన అంశాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది వైద్య నాథన్ వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.. రెండుగా విడిపోయి దశాబ్దం దాటింది. విభజన సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదు. వాటి పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉంది. నీటి వివాదాలు మాత్రం ఈ ఇరు రాష్ట్రల మధ్య తరచూ చోటు చేసుకొంటున్నాయి. కృష్ణా, గోదావరి జలాలు.. వాడుకోవాల్సిన వాటి కంటే.. అధికంగా ఏపీ వాడేసుకొంటుందంటూ తెలంగాణ ఆరోపిస్తుంది. ఈ అంశంపై పలుమార్లు ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు వివిధ సందర్భాల్లో సమావేశాలు నిర్వహించి.. చర్చలు జరిపినా ఫలితం మాత్రం శూన్యం. ఈ నేపథ్యంలో ఈ రెండు రాష్ట్రల మధ్య నీటి వాటా కోసం.. కోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఈ అంశంపై ఈ ఏడాది మూడో వారంలో సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. దీంతో కృష్ణా ట్రిబ్యునల్ ఎదుట వినిపించాల్సిన వాదనలపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ చర్చలో పలు కీలక విషయాలను చర్చించనట్లు తెలుస్తోంది.

## వక్ఫ్ సవరణ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర

మొదటి పేజి తరువాయి

ఇటీవల వక్ఫ్ (సవరణ) బిల్లు-2025 పార్లమెంటు ఆమోదం పొందింది. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతో పాటు అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాల నడుమ ఉభయ సభలు ఈ బిల్లును ఆమోదించాయి. బుధవారం లోక్‌సభలో వక్ఫ్ బిల్లుపై 13 గంటలకు పైగా చర్చ జరిగిన తర్వాత సవరణల వారీగా ఓటింగ్ ప్రక్రియ నిర్వహించారు. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటేశారు. రాజ్యసభలోనూ 12గంటల పాటు చర్చలు జరిగిన తర్వాత బిల్లుకు అనుకూలంగా 128 మంది, వ్యతిరేకంగా 95 మంది సభ్యులు ఓటేశారు. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయాయి. వక్ఫ్ బిల్లు పేరును యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్, ఎఫిషియెన్సీ అండ్ డెవలప్‌మెంట్ బిల్లుగా (ఉమీద్-యుఎంఈఈడీ)గా ప్రభుత్వం పేర్కొంది. వక్ఫ్? బిల్లు పార్లమెంట్?లో ఆమోదం పొందిన తర్వాత ఇదోక చరిత్రాత్మక మలుపు అని ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తంచేశారు. కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం లోపించిందని పేర్కొన్న ఆయన తాజా బిల్లుతో ఇన్నాళ్లూ అట్టడుగున ఉండిపోయిన వర్గాలకు మేలు చేకూరుతుందని వ్యాఖ్యానించారు. వారి గళం వినిపించే అవకాశం దక్కుతుందని పేర్కొన్నారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకం కాదని, ఏ ఒక్కరి మత విశ్వాసాలను దెబ్బతీయటం ప్రభుత్వం ఉద్దేశం కాదని కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ చెల్లుబాటు అంశాన్ని కాంగ్రెస్, ఎంఐఎం సుప్రీంకోర్టులో సవాల్ చేశాయి. మరోవైపు వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసన ఉద్యమానికి నాయకత్వం వహిస్తామని "ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు" తెలిపింది. చట్టాన్ని పూర్తిగా రద్దు చేసే వరకు అన్ని మత, సామాజిక సంస్థల సమన్వయంతో ప్రచారం కొనసాగుతుందని పేర్కొంది.

# కంచె గచ్చిబౌలి భూములపై కేటీఆర్ సంచలన లేఖ..

మొదటి పేజి తరువాయి



మండిపడ్డారు. నిస్వార్థంగా చేసే ఉద్యమాలు ఎప్పుడూ విజయం సాధిస్తాయని అన్నారు. భూముల కోసం పోరాటం చేసిన విద్యార్థులు, పర్యావరణ కార్యకర్తలు, వివిధ రంగాల ప్రముఖులు, మీడియాకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, రాశారు.

**కేటీఆర్ లేఖ ఇదే..**

విద్యార్థుల పోరాటాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ చేసి చూపాలన్న కుట్రతో అనేక అపవాదులు వేస్తోందని కేటీఆర్ అన్నారు. నిస్వార్థమైన విద్యార్థి-ప్రజా పోరాటాలు ఎప్పటికైనా విజయం సాధిస్తాయని చెప్పారు. వందల రకాల జంతుజాలం, వృక్షజాతులతో ఉన్న ప్రాంతాన్ని కాపాడేందుకు, భవిష్యత్ తరాలకు అందించేందుకు వారు చేసి పోరాటానికి దేశవ్యాప్తంగా మద్దతు లభించిందని చెప్పుకొచ్చారు. విద్యార్థులతోపాటు దేశంలోని వివిధ రంగాల ప్రముఖులు కలిసి రావడం ఇందుకు నిదర్శనమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ దళారి మాదిరిగా ఆర్థిక ప్రయోజనాల కోసం ఆలోచించకుండా, భవిష్యత్ ప్రయోజనాల కోసం కంచె గచ్చిబౌలి వేలాన్ని పూర్తిగా విరమించుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అటెన్షన్ డైవర్షన్ కోసం బెదిరింపు ధోరణిలో ఎకో పార్క్ ఏర్పాటు, ఫోర్త్ సిటీకి సెంట్రల్ యూనివర్సిటీ తరలింపు అంటూ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి మొదలుకుని ప్రతి కాంగ్రెస్ నాయకుడి వరకూ పక్కా కుట్రతో మాట్లాడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. 50 సంవత్సరాలకు పైగా సెంట్రల్ యూనివర్సిటీ పర్యావరణ పరిరక్షణకు, విజ్ఞానానికి కేంద్రంగా నిలిచిందని చెప్పారు. కాంగ్రెస్ చెప్తున్న ఏకో పార్క్ కన్నా గొప్పగా పర్యావరణ సమతుల్యత కలిగిన క్యాంపస్‌గా హెచ్‌సీయూ నిలిచిందని వెల్లడించారు. విద్యార్థుల పోరాటం ఫలించి ప్రభుత్వం చేసిన పర్యావరణ హత్యను సుప్రీంకోర్టు అడ్డుకుందని, అయితే కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న కుట్రల నేపథ్యంలో ఈ పోరాటం పూర్తిగా అయిపోలేదని లేఖలో పేర్కొన్నారు. 400 ఎకరాల పర్యావరణాన్ని కాపాడేందుకు పోరాటం ఇంకా మిగిలే ఉందని.. ప్రభుత్వ కుట్రలను, బెదిరింపులను, దుష్ప్రచారాన్ని దాటుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని కేటీఆర్ తెలియజేశారు. ఈ పోరాటానికి విద్యార్థులు, పర్యావరణవేత్తలు, ప్రముఖులు, తెలంగాణ ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరపున 400 ఎకరాల పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ప్రకటించిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. ప్రకృతికి విఘాతం కలగకుండా, యూనివర్శిటీకి ప్రమాదం రాకుండా బీఆర్ఎస్ పార్టీ.. విద్యార్థులకు అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల స్ఫూర్తిని, విద్యార్థుల ఆందోళనను దృష్టిలో ఉంచుకుని భూములు వేలం వేసే ప్రయత్నాన్ని విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అప్పటిదాకా ప్రస్తుత పోరాటాన్ని కొనసాగిద్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు.

**మాజీమంత్రి జగదీశ్ రెడ్డి ఫైర్..**

కంచె గచ్చిబౌలి భూముల వాస్తవాలను ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌కు ముడిపెట్టడం హాస్యాస్పదంగా ఉందని మాజీమంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. ఫ్యూచర్ సిటీలో ఏఐ యూనివర్శిటీ పెడతామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఆ విషయంలో ముందుకు సాగుతారా? అంటూ ప్రశ్నించారు. హెచ్‌సీయూ మార్చుతామని ఇచ్చే లీకులు సైతం అనాలోచితంగా ఉన్నాయంటూ మండిపడ్డారు. ఈ విషయంలో కోర్టుకు వెళ్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తే చివాట్లు తప్పవని హెచ్చరించారు. కంచ గచ్చిబౌలి భూముల కేసును సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకున్నప్పుడే.. ప్రభుత్వ పెద్దలు ఆలోచన మార్చుకోవాల్సిందని హితవుపలికారు. విద్యార్థులు, ప్రజలను తక్కువ అంచనా వేయడం సరికాదని చెప్పుకొచ్చారు.

# అమరావతి సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ ప్రతిపాదనలో కదలిక

మొదటి పేజి తరువాయి



సంపద సృష్టి కేంద్రంగా అమరావతిని తీర్చిదిద్దే లక్ష్యంతో గతంలో టీడీపీ ప్రభుత్వం సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ ప్రతిపాదన తీసుకొచ్చింది. ఆర్థిక లావాదేవీల కేంద్రంగా సీబీడీ పేరిట ఓ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ సైతం రూపొందించింది. దీన్ని డెవలప్?మెంట్ చేసేందుకు సింగపూర్ కన్సార్షియం ముందుకొచ్చింది. 2018 జూన్‌లో అమరావతి డెవలప్?మెంట్ కార్పొరేషన్ - సింగపూర్ కన్సార్షియం మధ్య ఒప్పందం కుదిరింది. 1691 ఎకరాల్లో సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దశలవారీగా ఫేజ్ జీరో పేరిట దీన్ని అభివృద్ధి చేయాలని భావించారు. దీంట్లో వివిధ అంతర్జాతీయ సంస్థల కార్యాలయాలను ఏర్పాటు చేయించే అంశంపై సింగపూర్ కన్సార్షియం ఒప్పందం చేసుకుంది. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌తో కలిసి ఓ వాహక సంస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. తద్వారా దేశ విదేశాలకు చెందిన సంస్థలను ఇక్కడ ఏర్పాటు చేయించేందుకు, పెట్టుబడులను ఆకర్షించాలని ?రెండుసార్లు జరిగిన ఒప్పందాల్లో అంగీకారం కుదిరింది. రాజధాని ప్రాంతం అభివృద్ధి : దీనిపై సింగపూర్ ప్రతినిధులు అప్పుడు సీఎంగా ఉన్న చంద్రబాబు అత్యున్నత స్థాయిలో జాయింట్ ఇంప్లిమెంటేషన్ వర్కింగ్ కమిటీని ఏర్పాటు చేసుకుని సమీక్షించారు. సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ నిర్మాణం ఫేజ్ జీరోతో ఆరంభమైతే ఆర్థిక, వాణిజ్య లావాదేవీలు పెద్దఎత్తున జరిగితే రాజధాని ప్రాంతం అభివృద్ధి చెందడంతో పాటు భూమి విలువ బాగా పెరుగుతుందని అంచనాలు వేశారు. స్టార్టప్ ప్రాంతంగా కృష్ణానదీ తీర ప్రాంతంలోని 1691 ఎకరాలను సీఆర్డీఏ సింగపూర్ కన్సార్షియంకు అప్పగించింది. ఫేజ్ జీరో కింద 684 హెక్టార్ల ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం ద్వారా పెట్టుబడులు ఆకర్షించాలన్నది లక్ష్యం. ఇందుకోసం సింగపూర్ కన్సార్షియం, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంయుక్తంగా ఓ ఇన్వెస్ట్?మెంట్ బోర్డును సింగపూర్ - అమరావతి ఇన్వెస్ట్?మెంట్ హోల్డింగ్స్ పేరిట ఏర్పాటు చేశాయి. అమరావతి డెవలప్‌మెంట్ పార్టనర్ పేరుతో ఓ జాయింట్ వెంచర్ సంస్థ ఏర్పాటు చేశారు. సింగపూర్ కన్సార్షియం- అమరావతి ఇన్వెస్ట్?మెంట్ హోల్డింగ్ మధ్య స్టార్టప్ ఏరియాలో 58:42 శాతంగా భాగస్వామ్యం ఉండేలా ఒప్పందం చేసుకున్నారు. ఇందులో భాగంగా అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంస్థ రాయితీ ఒప్పందాన్ని కూడా చేసుకుంది. తొలిదశలో స్టార్టప్ ప్రాంతంలో 656 ఎకరాలు అభివృద్ధి చేయాలని భావించారు. ఇందుకు సంబంధించి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీని సింగపూర్ కన్సార్షియంకు అభివృద్ధి ప్రాతిపదికన ఇచ్చేందుకు కూడా అంగీకారం కుదిరింది. ఇరవై చదరపు కిలోమీటర్ల సీడ్ డెవలప్‌మెంట్ ప్రాంతంలో దశలవారీగా అభివృద్ధి చేస్తామని సింగపూర్ కన్సార్షియం స్పష్టం చేసింది. 1691 ఎకరాల సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్‌లో పెట్టుబడులు ఆహ్వానించడంతో పాటు ఆర్థిక లావాదేవీల కేంద్రంగా మార్చేందుకు 20 ఏళ్ల సమయం పడుతుందని సింగపూర్ కన్సార్షియం అంచనా వేసింది. 2019లో అధికారం మారడంతో అమరావతిలో ఈ ప్రణాళికలన్ని మూలన పడ్డాయి. జగన్ అధికారంలోకి వస్తూనే ఈ అంకుర ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టును రద్దు చేశారు. 1691 ఎకరాల్లో స్టార్టప్ ఏరియా అభివృద్ధి కోసం అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్, సింగపూర్ కన్సార్షియం మూలధన పెట్టుబడిని కూడా వెనక్కి తీసుకునేలా చేశారు. స్విస్ ఛాలెంజ్ విధానంలో మాస్టర్ డెవలపర్‌గా సింగపూర్ కన్సార్షియం ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయనీయకుండా వైఎస్సార్సీపీ ప్రభుత్వం ధ్వంసం చేసింది. అమరావతి డెవలప్‌మెంట్ పార్టనర్స్ వాహక సంస్థలో సింగపూర్ కన్సార్షియంకు 58 శాతం, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు 42 శాతం వాటా ఉంది. మూలధన వాటాగా సింగపూర్ కన్సార్షియం రూ.306 కోట్లు, ఏడీసీ రూ.222 కోట్లు పెట్టాల్సి ఉంది. అయితే రెండు సంస్థలూ రూ.78 కోట్లు, రూ.52 కోట్ల చొప్పున మాత్రమే మూలధన పెట్టుబడిగా ఉమ్మడి ఖాతాలో జమ చేశాయి. గత ప్రభుత్వ హయాంలో ఈ ఒప్పందం రద్దు కావడంతో ఆయా సంస్థలు తమ మూలధన పెట్టుబడిని వెనక్కి తీసుకున్నాయి. వైఎస్సార్సీపీ హయాంలో ఈ స్టార్టప్ ఏరియా ప్రాజెక్టు ధ్వంసమైనా ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో అమరావతిలో ప్రాజెక్టులన్నీ మళ్లీ ఊపందుకున్నాయి. సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్టును మళ్లీ పట్టాలెక్కించేలా స్టార్టప్ ఏరియాను పునరుద్ధరించనున్నట్టు సమాచారం. సింగపూర్ కన్సార్షియంతో చేసుకున్న ఒప్పందాన్ని ప్రభుత్వం తిరిగి పునరుద్ధరించే అవకాశాలున్నాయి.

# మోదీ, అమిత్ షా అనుమతి లేకుండా బండి సంజయ్ టిఫిన్ కూడా చెయ్యరు: మహేశ్ కుమార్ గౌడ్

మొదటి పేజి తరువాయి



కేంద్రమంత్రనే విషయం మర్చిపోయి దిగజారి మాట్లాడుతున్నారని, అమిత్ షా చెప్పులు మోసిన చరిత్ర బండి సంజయ్‌దంటూ మండిపడ్డారు. ఇవాళ (ఆదివారం) ఉదయం బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు మహేశ్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు, సన్న బియ్యం, హెచ్‌సీయూ భూములు, తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు సంబంధించిన అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి ఆరోపణలు గుప్పించారు. ఈ మేరకు కౌంటర్ ఇస్తూ మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. "బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా, చట్టబద్ధత కోసం వాటిని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చేలా ప్రధాని మోదీ ఒప్పించే దమ్ము బండి సంజయ్‌కు ఉందా?. ఢిల్లీ పెద్దలకు భయపడే తెలంగాణ బీజేపీ నేతలు బీసీల ధర్నాకు మొహం చాటేశారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా ఢిల్లీ పెద్దలకు గులాం గిరి చేసిన పనులు మర్చిపోయావా బండి సంజయ్?. రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండి కేంద్ర మంత్రి చెప్పులు మోసిన చరిత్ర నీది. నోటికొచ్చింది మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదు. కాంగ్రెస్.. జాతీయ పార్టీ. ఏదైనా సమష్టి నిర్ణయాలు ఉంటాయి. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల మాదిరిగానే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌తో బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకుంది.

**బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే..**

ఒంటరిగా పోటీ చేసే దమ్ము లేకనే రహస్య మిత్రులు బీఆర్ఎస్‌తో చీకటి ఒప్పందం చేసుకున్నారు. బండి సంజయ్‌లో రోజురోజుకూ అభద్రతా భావం పెరిగిపోతోంది. మోదీ, అమిత్ షా అనుమతి లేకుండా బండి సంజయ్ కనీసం టిఫిన్ కూడా చెయ్యరు. సొంత పార్టీ కార్యకర్తలే ఆయన వైఖరిపై గుర్రుగా ఉన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి రాదని తెలిసి సంజయ్ ఆగమాగం అయిపోతున్నారు. గుర్తింపు కోసమే తాను కేంద్రమంత్రినని మర్చిపోయి దిగజారి మాట్లాడుతున్నారు. బీజేపీలో ఉనికి కోసం ఆయన ఆరాట పడుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి కేంద్రమంత్రికి కనిపించకపోవడం విడ్డూరం. సుదీర్ఘ కాలం గడిచినా బీజేపీ జాతీయ అధ్యక్షుడిని నియమించుకోలేని బీజేపీకి కాంగ్రెస్ హైకమాండ్ గురించి మాట్లాడే హక్కు లేదు.

**రేవంత్ రెడ్డికి పూర్తి పట్టుంది..**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంపై సీఎం రేవంత్ రెడ్డి పూర్తి పట్టు సాధించారు కాబట్టే బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు ఆమోదం లభించిందనే విషయం అవగాహన లేకుండా బండి సంజయ్ మాట్లాడుతున్నారు. హెచ్‌సీయూ అంశం ఉన్నత న్యాయస్థానం పరిధిలో ఉంది. ప్రభుత్వం కమిటీ సైతం వేసింది. రాజకీయ అవసరాల కోసం ఆయన మాట్లాడడం సమంజసం కాదు. మైనార్టీ హక్కుల కోసం నిలబడి వక్ఫ్ బోర్డు బిల్లుపై కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. కార్పొరేట్ సంస్థలను బెదిరించి నిధులు రాబట్టుకున్న బీజేపీ నంబర్ వన్‌గా నిలిచింది. సన్న బియ్యం కేంద్రం ఇస్తోందని బండి సంజయ్ ప్రచారం చేస్తున్నారు. అలా అయితే దేశం మొత్తం ఇవ్వొచ్చు కదా?. సన్న బియ్యంతో తెలంగాణలో నిరుపేదలకు అసలైన పండగను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. దేశ చరిత్రలో నిలిచిపోయే కులగణన, బీసీ బిల్లు, ఎస్సీ వర్గీకరణ, సన్న బియ్యంను కాంగ్రెస్ హయంలో అమలు అయ్యాయని" చెప్పారు.

మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

## సంపాదకీయం

### ధనిక రాష్ట్రంలో 84శాతం పేదలా?

తెలంగాణ ధనిక రాష్ట్రమని, తలసరి ఆదాయం లెక్కన దేశంలో మొదటిస్థానంలో ఉందని మన నాయకులు గొప్పగా చెపుతుంటారు. అయితే ఇంతవరకు 90 లక్షల రేషన్ కార్డులు మంజూరు కాగా, కొత్తగా ఇంకా 10 లక్షల కార్డులు ఇవ్వబోతున్నారు. ప్రభుత్వం ప్రకారం తెలంగాణలో 84శాతం జనాభాకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం సరఫరా ఉగాదినాడు ఆరంభమైంది. ఈ లెక్కన రాష్ట్ర జనాభాలో 84శాతం మంది పేదవారే. స్వాతంత్ర్యం వచ్చి దేశ విభజన జరిగినప్పుడు పంజాబ్ రాష్ట్రంలో మంచి పంటలు పండే భూములు పాకిస్తాన్‌కు వెళ్లాయి. దానితో దేశంలో తిండిగింజల కొరత ఏర్పడింది. మొదటి పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ భాక్రానంగల్ వంటి బహుళార్థ సాధక ప్రాజెక్టులు నిర్మించడంతో ఆహారధాన్యాల దిగుబడి పెరిగింది. అయినా, పెరుగుతున్న జనాభాకు అది సరిపోక ఆహార కొరత నెలకొంది. అప్పటి పరిస్థితుల్లో పేదలకు ఆహారభద్రత కల్పించడానికి 1955లో ప్రజాపంపిణీ వ్యవస్థ ఏర్పాటు చేసి, పేదలకు రేషన్‌కార్డుల ద్వారా సబ్సిడీపై ఆహారధాన్యాలు పంపిణీ చేశారు. అయితే ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగినా, పేదలకు ఆహారధాన్యాలు సరిగా అందలేదు. దీనిని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం 2013లో ప్రజలకు ఆహారధాన్యాలు సబ్సిడీపై అందించడానికి నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ (జాతీయ ఆహార భద్రత చట్టం) తీసుకొచ్చింది. దీనితో రాష్ట్రాలకు కావలసిన ఆహారధాన్యాలు, కిరోసిన్ వంటివి కేంద్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్నది. తెలంగాణ ఏర్పడ్డాక, రాష్ట్రానికి ప్రతినెలా ఒక లక్ష ఆరువేల టన్నుల బియ్యం, 4,300 టన్నుల గోధుమలు, 5 వేల టన్నుల చక్కెర వంటివి కేంద్రం ఇచ్చింది. 2015 ఏప్రిల్ నుంచి కేంద్రం ఇచ్చిన బియ్యం, గోధుమలకు అదనంగా రాష్ట్రం మరో 56 వేల టన్నుల బియ్యం, 8 వేల టన్నుల గోధుమలు ప్రతి నెల ప్రజా పంపిణీ వ్యవస్థకు అందజేసింది. అదీకాక కేంద్రం ఇచ్చే కార్డు ఉన్న కుటుంబంలో ప్రతి వ్యక్తికి 5 కిలోల బియ్యం ఇవ్వగా, రాష్ట్రం ఇంకో కిలో బియ్యం తన వంతు వాటాగా కలిపి ఆరు కిలోలు ఇస్తున్నది. ఈ చర్య రాజకీయ లబ్ధి కోసం తీసుకున్నదే కాని, నిజంగా అవసరం ఉన్నదా అని చూడలేదు. కరోనా సమయం నుంచి కేంద్ర ప్రభుత్వం దేశంలోని 80 కోట్ల కుటుంబాలకు ఉచితంగా ఆహారధాన్యాలు సరఫరా చేస్తున్నది. అందులో భాగంగా తెలంగాణలో కేంద్రం తరపున 55 లక్షల కార్డుల ద్వారా కోటి 92 లక్షల జనాభాకు ఉచితంగా రేషన్ అందజేస్తున్నది. దీనికి అదనంగా రాష్ట్రం 35లక్షల రేషన్ కార్డుల ద్వారా 90 లక్షల మందికి రేషన్ అందజేస్తున్నది. అంటే మొత్తం 90 లక్షల రేషన్ కార్డులతో సుమారు 2కోట్ల 82లక్షల మందికి రేషన్ అందిస్తున్నారు. దీనికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఇంకో 10 లక్షలు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నది. దానితో రాష్ట్రంలో మొత్తంగా ఒక కోటి రేషన్ కార్డులతో సుమారు 3.12 కోట్ల జనాభాకు రేషన్ ఇస్తున్నారు. ఇంతకు పూర్వం దొడ్డు బియ్యం ఇవ్వగా, ఉగాది నుంచి సన్నబియ్యం ఇస్తున్నారు. దేశంలో నీతీఆయోగ్ లెక్కల ప్రకారం జనాభాలో 3.74శాతం ప్రజలు అతి పేదలుగా ఉన్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న జనాభా ఏ లెక్కన చూసినా 20శాతం లోపే. అటువంటి పరిస్థితిలో ఉచితంగా సన్నబియ్యం 84శాతం ప్రజలకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అందజేయడమంటే ప్రజాధనాన్ని వృధాచేయడమే. బోగస్ రేషన్ కార్డులు తొలగించినా కేంద్రం ఇచ్చే ఆహారధాన్యాలు సుమారు 2 కోట్ల మందికి అంటే జనాభాలో 50శాతం మందికి సరిపోతాయి. అదనంగా రాష్ట్రం ప్రజాపంపిణీ వ్యవస్థపై ఏ విధమైన ఖర్చు చేయాల్సిన పని లేదు. గత సంవత్సరం ప్రజాపంపిణీ వ్యవస్థ కొరకు 3 వేల కోట్లు ఖర్చు అయింది. ఇప్పుడు సన్నబియ్యం ఇస్తున్నారు కాబట్టి ఈ ఖర్చు 5 వేల కోట్ల వరకు చేరవచ్చు. రేషన్ కార్డు కొరకు అర్హత మొదట్లో గ్రామీణ ప్రాంతాలలో 2.5 ఎకరాల మాగాణి లేదా 5 ఎకరాల మెట్ట, అలాగే పట్టణ ప్రాంతాలలో సాలీనా ఆదాయం 1.5 లక్షల లోపుగా నిర్ణయించగాబీ దానిని 3.5 ఎకరాల మాగాణి, 7.5 ఎకరాల మెట్టకు పెంచారు. అలాగే పట్టణ ప్రాంతాలలో సాలీనా ఆదాయం 2 లక్షలకు పెంచారు. ప్రభుత్వ, ప్రైవేటు, పొరుగుసేవ ఉద్యోగులు, సెల్ఫ్ ఎంప్లాయిడ్ వ్యక్తులు, ప్రభుత్వ పెన్షన్‌దారులు వంటివారు రేషన్ కార్డు పొందడానికి అనర్హులు. నేడు తెలంగాణలో 90శాతం ఇళ్లలో టీవీ, మోటారుసైకిల్ వంటివి ఉన్నాయి. పట్టణ ప్రాంతాలలో సేవారంగం, పొరుగు సేవలలో చాలామంది ఉపాధి పొందుతున్నారు.

# ఇకనైనా అరాచకం ఆగేనా!





రాచరికాల్లో అధికారానికీ, దర్పానికీ, దానిద్వారా లభించే న్యాయానికీ రాజదండం చిహ్నం. ఈమధ్యకాలంలో బుల్‌డోజర్ అలాంటి పాత్ర పోషిస్తున్న వైనం కనబడుతోంది. ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ పాలన మొదలయ్యాక బుల్‌డోజర్ అర్థం, దాని పరమార్థం మారిపోయాయి. ఆ రాష్ట్రాన్ని చూసి మరికొన్ని రాష్ట్రాలు వాతలు పెట్టుకోవటం కూడా మొదలైంది. ఈ నేపథ్యంలో 2021 మార్చిలో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో అమానవీయంగా, చట్టవిరుద్ధంగా ఆవాసాలను కూల్చేసిన అధికారగణంపై మంగళవారం సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేయటంతోపాటు, ఇళ్లు కోల్పోయిన ఆరుగురు పిటిషనర్లకూ ఆరువారాల్లో రూ. 10 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని ఆదేశించింది. అంతేకాదు... ఈ ఉదంతం తమ అంతరాత్మను తీవ్రంగా కలవరపరిచిందని ధర్మాసనం తెలియజేసింది. అధికారమంటే ఇష్టానుసారం ఏదైనా చేయడానికి దొరికిన లైసెన్స్‌గా భావించే సంస్కృతి దేశంలో ముదిరిపోయింది. ఒక్క యూపీలోనేకాదు... మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ వగైరాల్లో ఇలాంటి ఉదంతాలు చోటుచేసుకున్న తీరు గమనిస్తే ఇదో అంటువ్యాధిగా మారిందన్న అభిప్రాయం కలుగుతుంది. ఏదైనా కేసులో నిందితులుగా ఉన్నా లేదా శిక్షపడినా... అధికార పక్షానికి అనుకూలంగా లేకపోయినా అలాంటివారి ఇళ్లూ, దుకాణాలూ కూల్చేయడానికి బుల్‌డోజర్‌లు అత్యుత్సాహంతో ఉరుకుతున్న తీరు ఆశ్చర్యపరుస్తోంది. నిర్మాణ నిబంధనల్ని తీవ్రంగా ఉల్లంఘించారని తేలినా, ప్రభుత్వ భూమినో, మరొకరి భూమినో దురాక్రమించి కట్టారని తేలినా అలాంటివాటిని కూల్చేయటాన్ని ఎవరూ తప్పుబట్టరు. కానీ అందుకొక విధానం ఉండాలి. చట్ట నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలి. తప్పు చేశారని ఆరోపణ లొచ్చినవారికి తగిన నోటీసులిచ్చి వారి సంజాయిషీ కోరాలి. సంతృప్తి చెందనట్టయితే ఆక్రమణ దారులకు హేతుబద్ధమైన వ్యవధినిచ్చి కూల్చివేత ప్రక్రియ ప్రారంభించాలి. ఇప్పుడు సుప్రీంకోర్టు విచారిస్తున్న కేసు సంగతే తీసుకుంటే 2021 మార్చి 1న మొదటిసారి అక్కడ నివాసముంటున్నవారికి నోటీసులు వచ్చాయి. వారికి అంతకు దాదాపు మూణ్ణెల్ల ముందే... అంటే జనవరి 8న నోటీసులిచ్చినట్టు, అందులో ఆ నెల 27లోగా ఎవరికివారు సొంత ఖర్చులతో ఇళ్లు కూల్చేయాలని ఆదేశించినట్టు ఉంది. దానికి స్పందన రాకపోవటంతో తాజాగా నోటీసులు జారీచేశామని అందులో పేర్కొన్నారు. మరో ఆరు రోజుల్లో బుల్‌డోజర్‌లతో వచ్చి ఇళ్లు కూల్చేశారు. తొలుత నోటీసులు వ్యక్తిగతంగా ఇవ్వటానికి చేసిన ప్రయత్నం విఫలం కావటంతో ఇళ్ల దగ్గర అతికించామన్న ప్రభుత్వ వాదనను న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ లతో కూడిన బెంచ్ విశ్వసించలేదు. పిటిషనర్లకు సహేతుకమైన వ్యవధినిచ్చిన దాఖలా కనబడటం లేదని, ఇది పౌరులకు రాజ్యాంగంలోని 21వ అధికరణ ద్వారా సమకూరిన ఆవాస హక్కును ఉల్లంఘించటమేనని తేల్చిచెప్పింది. ఈ తీర్పు అనేకవిధాల ఎన్నదగినది. పిటిషనర్లకు ఆ స్థలంపై చట్టబద్ధమైన హక్కుందా లేదా అన్న అంశంలోకి ధర్మాసనం పోలేదు. దానిపై వారు విడిగా న్యాయస్థానాల్లో తేల్చుకోవాల్సిందే! 2023 ఏప్రిల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన రాజకీయ నాయకుడు, పలు కేసుల్లో నింది తుడైన అతీఖ్ అహ్మద్ అక్రమంగా ఆక్రమించుకున్న భూమిలో ఈ ఇళ్లున్నాయని ప్రభుత్వం చెబుతోంది. అయితే ఎన్నడో 1906లో అప్పటి అలహాబాద్ జిల్లా కలెక్టర్ షకీర్ అహ్మద్ అనే వ్యక్తికి 30 ఏళ్లకు లీజుకిచ్చి మరో రెండు దఫాలు పొడిగించుకునే వీలు కల్పించారని రికార్డులు చెబు తున్నాయి. 1960లో జిల్లా మేజిస్ట్రేట్ అనుమతితో షకీర్ దాని హక్కుల్ని వేరేవారికి బదలాయించాడు. ఆ తర్వాత క్రమంలో అది మరికొందరి చేతులు మారింది. చివరకు ప్రస్తుత పిటిషనర్లు దాన్ని కొనుగోలు చేశారు. ప్రభుత్వం వాదిస్తున్నట్టు ఆ కొనుగోలు చెల్లకపోవచ్చు. అది ప్రజా ప్రయోజనం కోసం వినియోగించాల్సిన భూమే కావొచ్చు. అంతమాత్రాన నిబంధనలకు తిలోదకాలిచ్చి ఇళ్లు కూల్చటం సరైన చర్య కాదు. సుప్రీంకోర్టు తీర్పు దీన్ని తేటతెల్లం చేసింది. ఈ సందర్భంగా వేరేచోట బుల్‌డోజర్ కూల్చివేతలు సాగిస్తుండగా ఒకటో తరగతి బాలిక అనన్యా యాదవ్ తన స్కూల్ బ్యాగ్‌ను రక్షించుకోవటానికి మంటలంటుకున్న షెడ్ సమీపానికి వెళ్లిన వీడియోను న్యాయమూర్తులు ప్రస్తావించటం గమనార్హం. అలాంటి ఉదంతాలు అందరినీ దిగ్భ్రాంతిపరుస్తాయన్న వారి వ్యాఖ్యలతో ఏకీభవించని వారుండరు. గత నవంబర్‌లో జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం సైతం ఇటువంటి వ్యాఖ్యలే చేసింది. 'ఇళ్లు కూల్చినప్పుడల్లా నిశిరాత్రిలో నడిరోడ్లపై చిన్నారులూ, మహిళలూ విలపిస్తున్న దృశ్యాలు అరాచకానికి ఆనవాళ్లుగా నిలుస్తున్నాయి' అని ధర్మాసనం గుర్తు చేసింది. ఇలాంటి సంద ర్భాల్లో కూల్చివేతలకు పాల్పడిన అధికారుల నుంచి ఇళ్ల, దుకాణాల పునర్నిర్మాణానికి అయ్యే వ్యయం వసూలు చేయాలని కూడా చెప్పింది. ఇతర మార్గదర్శకాలు కూడా రూపొందించింది. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలైనా ప్రభుత్వాల కళ్లు తెరిపించాలి. కేవలం అయిదేళ్ల కోసం ఎన్నికై అధి కారంలోకొచ్చిన ప్రభుత్వాలు శాశ్వతంగా నిలిచే రాజ్యాంగ విలువలను కాలరాయటం, ఇష్టాను సారం ప్రవర్తించటం తప్పుడు సంకేతాలిస్తుంది. సాధారణ పౌరుల్ని కూడా చట్ట ఉల్లంఘనలకు ప్రోత్సహిస్తుంది. అందుకే ప్రభుత్వాలు ఎంత త్వరగా మేల్కొంటే అంత మంచిది. నాలుగేళ్ల ఆలస్యమైనా సర్వోన్నత న్యాయస్థానంలో బాధితులకు సరైన న్యాయం దక్కటం హర్షించదగ్గది.

# విపత్తుల వేళ... భారతీయ ఆపన్నహస్తం



ఇటీవల మయన్మార్, థాయ్‌లాండ్‌లను తీవ్రస్థాయి భూకంపం అతలాకుతలం చేసింది. భారత్ తక్షణమే ఆపన్న హస్తం అందించింది. విపత్తుల వేళ సత్వరమే స్పందించి ఇరుగు పొరుగు దేశాలకు సాయం చేయడం ద్వారా ఇండియా ప్రాంతీయ శక్తిగా నిలుస్తోంది. టీవల మయన్మార్, థాయ్‌లాండ్‌లను తీవ్రస్థాయి భూకంపం అతలాకుతలం చేసింది. భారత్ తక్షణమే ఆపన్న హస్తం అందించింది. విపత్తుల వేళ సత్వరమే స్పందించి ఇరుగు పొరుగు దేశాలకు సాయం చేయడం ద్వారా ఇండియా ప్రాంతీయ శక్తిగా నిలుస్తోంది. ఆపదలో వెనువెంటనే వనరుల సమీకరణ, సహాయక బృందాల మోహరింపు, సాంకేతిక సహాయం అందించడంలో ప్రత్యేక సామర్థ్యాన్ని ప్రదర్శిస్తోంది. ప్రాంతీయ సుస్థిరత, మానవ భద్రతకు పాటుపడటంలో చిత్తశుద్ధిని చాటుకుంటోంది. 'ఆపరేషన్ బ్రహ్మ' కింద ఇండియా జాతీయ ప్రకృతి విపత్తు నిభాయింపు దళం(ఎన్‌డీఆర్‌ఎఫ్) సభ్యులు 80 మందిని మయన్మార్‌కు పంపింది. 2015లో కూడా నేపాల్‌లో భూకంపం విరుచుకుపడినప్పుడు 'ఆపరేషన్ మైత్రి' కింద వెంటనే రంగంలోకి దిగి ఆహారం, వైద్య సహాయం అందించింది. శిథిలాల్లో చిక్కుకున్న అభాగ్యులను రక్షించడంలో నేపాలీలకు తోడ్పడింది. దక్షిణాసియాతోపాటు దాని పరిసర ప్రాంతాల్లోనూ ప్రకృతి ఉత్పాతాలు సంభవిస్తే- ఇండియా వెంటనే సహాయ కార్యక్రమాల్లోకి దిగుతోంది. బంగాళాఖాతం పరిసర దేశాల్లో బహుళ రంగాల సాంకేతిక, ఆర్థిక సహకార సాధన సంస్థ(బిమ్‌స్టెక్)ను స్థాపించడంలో భారత్‌దే కీలక పాత్ర. బిమ్‌స్టెక్ ప్రకృతి విపత్తు నిభాయింపు కార్యక్రమానికి(డీమెక్స్‌కు) భారత్ నాయకత్వం వహిస్తోంది. దక్షిణాసియా ప్రాంతీయ సహకార సంఘం(సార్క్) ఛత్రం కింద కూడా ప్రకృతి విపత్తు నిభాయింపు కేంద్రం(ఎస్‌డీఎంసీ) ఏర్పడింది. కానీ, దక్షిణాసియాలో ప్రాంతీయ రాజకీయ విభేదాల వల్ల అది సక్రమంగా పని చేయలేకపోతోంది. దీనికి భిన్నంగా ఆగ్నేయాసియా దేశాల సహకార సంఘం (ఆసియాన్) కలిసికట్టుగా ప్రకృతి ఉత్పాతాలను ఎదుర్కోవడానికి, బాధితులకు సమన్వయంతో సాయం చేయడానికి ఏర్పాటు చేసిన 'ఆహా సెంటర్' ఎంతో సమర్థంగా పని చేస్తోంది. దాని నుంచి 'సార్క్' స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఉంది.

**పెరిగిన కేటాయింపులు**

భారతదేశం 2005లో ప్రకృతి ఉత్పాతాల నిభాయింపు చట్టాన్ని తీసుకొచ్చింది. దానికింద జాతీయ ప్రకృతి విపత్తుల నిభాయింపు ప్రాధికార సంస్థ(ఎన్‌డీఎంఏ)ను ఏర్పాటు చేసింది. ప్రధానమంత్రి అధ్యక్షతన ఈ సంస్థ ప్రకృతి వైపరీత్యాలను అధిగమించడానికి అనుసరించాల్సిన విధానాలు, వ్యూహాలను రూపొందిస్తోంది. భారత్ సొంత గడ్డపై పలురకాల ఉత్పాతాలను సమర్థంగా ఎదుర్కోవడానికి జాతీయ, రాష్ట్ర స్థాయుల్లో ప్రత్యేక దళాలను ఏర్పాటు చేసింది. వాటికి ఆర్థిక వనరులను, సిబ్బందినీ సమకూరుస్తోంది. 2014-24 మధ్య రాష్ట్రాల్లో ప్రకృతి విపత్తు నిభాయింపు దళాలకు (ఎస్‌డీఆర్‌ఎఫ్) నిధుల కేటాయింపును రూ.38వేల కోట్ల నుంచి రూ.1.24 లక్షల కోట్లకు పెంచింది. అలాగే ఎన్‌డీఆర్‌ఎఫ్ కేటాయింపులను రూ.28వేల కోట్ల నుంచి రూ.80వేల కోట్లకు పెంచింది. ఈ రెండు విభాగాలు వైపరీత్యాల సమయంలో బాధితులను రక్షిస్తాయి. ఆహారం, మందుల పంపిణీ వంటి సహాయ కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తాయి.

**ప్రపంచ స్థాయిలోనూ కీలక పాత్ర**

స్వదేశంలో, పొరుగు దేశాలతోపాటు ప్రపంచ స్థాయిలోనూ ప్రకృతి విపత్తులను ఎదుర్కోవడంలో భారత్ తనదైన పాత్రను పోషిస్తోంది. 2019లో జరిగిన ఐక్యరాజ్యసమితి వాతావరణ కార్యాచరణ శిఖరాగ్ర సభలో ప్రధాని మోదీ సీడీఆర్‌ఐని ప్రారంభించారు. విపత్తులను తట్టుకోగల మౌలిక వసతుల నిర్మాణానికి సమన్వయంతో ఒక కూటమిగా కృషిచేసే సంస్థ ఇది. దీని ఏర్పాటు ద్వారా భారత్ ప్రకృతి విపత్తులను ఎదుర్కోవడానికి జాతీయ, ప్రాంతీయ, అంతర్జాతీయ స్థాయుల్లో సహకార వేదికలను నిర్మించాలనే పట్టుదలను ప్రదర్శించింది. హిందూ మహాసముద్ర తీర ప్రాంత దేశాల్లోనూ సహాయ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. నేపాల్ (2015), తుర్కియే-సిరియా (2023), మయన్మార్ (2025)లలో భూకంపాలు సంభవించినప్పుడు ఎన్‌డీఆర్‌ఎఫ్ బలగాలు సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నాయి. బిమ్‌స్టెక్ ఛత్రంలోని డీమెక్స్, సార్క్ ఛత్రంలోని ఎస్‌డీఎంసీ సంస్థల ద్వారా దక్షిణాసియా, ఆగ్నేయాసియాల్లో పకడ్బందీగా సహాయ కార్యక్రమాలు నిర్వహించాలని భారత్ లక్షిస్తోంది. ఈ లక్ష్య సాధనకు ఐరాస మానవ సహాయ కార్యక్రమాల సంస్థతోనూ, అంతర్జాతీయ రెడ్‌క్రాస్, రెడ్ క్రెసెంట్ సంస్థలతోనూ కలిసి కృషిచేయాలి. భారత్ ఇప్పటికే ప్రకృతి విపత్తులను ఎదుర్కోవడానికి స్విట్జర్లాండ్, రష్యాలతో కలిసి పనిచేస్తోంది. నేడు ఉపగ్రహాలు తదితర నవీన సాంకేతికతలతో ప్రకృతి ఉత్పాతాలను ముందుగానే పసిగట్టే సౌలభ్యం ఏర్పడింది. వేగంగా అంతర్జాతీయ సమన్వయ సహకారాలను ఏర్పాటు చేసుకొనే అవకాశాన్నీ కొత్త సాంకేతికతలు ఇస్తున్నాయి. సునామీ ప్రమాదాన్ని ముందే హెచ్చరించే వ్యవస్థలు ఇప్పటికే భారత్ సహా పలు సముద్ర తీర దేశాల్లో ఏర్పడ్డాయి. భారత్ వెబ్ ఆధారిత జీఐఎస్ పోర్టల్ ఐడీకేఎన్‌ను నెలకొల్పింది. అది దక్షిణాసియా విపత్తు విజ్ఞాన యంత్రాంగం(ఎస్‌ఏడీకేఎన్)లో అంతర్భాగంగా పనిచేస్తోంది.

**ఆసియాన్‌కు దీటుగా...**

విపత్తులను సమర్థంగా ఎదుర్కొనేందుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయుల్లో నిధులు, సహాయక సిబ్బంది సమీకరణ వేగంగా జరగాలి. సహాయ కార్యక్రమాలను సమన్వయంతో చేపట్టాలి. విధానాలను వేగంగా అమలు చేయడానికి ప్రాధాన్యం ఇవ్వాలి. అధికార గణంలో అలసత్వాన్ని తొలగించాలి. సునామీలు, తుపానులను కలిసికట్టుగా ఎదుర్కొనేలా తీర ప్రాంతాల ప్రజలను సంఘటితం చేయాలి. వారికి తగిన శిక్షణ ఇవ్వాలి. విపత్తుల వేళ ఆశ్రయం పొందడానికి అవసరమైన నిర్మాణాలు చేపట్టాలి. ప్రభుత్వ యంత్రాంగం వేగంగా నిర్ణయాలు తీసుకుని అమలుచేసే స్థితిలో ఉండాలి. విపత్తుల నిభాయింపులో ఇండియా ఇప్పటికే తన సామర్థ్యాన్ని చాటుకున్నా, దక్షిణాసియాలో సార్క్ సంఘాన్ని మరింత పరిపుష్టం చేయాలి. ఇందులో ప్రాంతీయ రాజకీయ విభేదాల నుంచి సాంకేతిక, ఆర్థిక, సాంస్కృతిక సహకారాన్ని విడదీయాలి. తద్వారా సమర్థమైన విపత్తు నిభాయింపు యంత్రాంగాన్ని ఏర్పాటుచేయవచ్చు. సంస్థాగత సంస్కరణలు, సుస్థిర పెట్టుబడులు, రాజకీయేతర సహకారం సాధించినప్పుడే విపత్తుల నిభాయింపులో ఆసియాన్‌కు దీటుగా దక్షిణాసియా ముందడుగు వేయగలదు. విభేదాల కన్నా ప్రాంతీయ సహకారానికి ప్రాధాన్యం ఇచ్చినప్పుడే విశ్వమంతా ఒకే కుటుంబం అనే భారత దార్శనికత సాకారమవుతుంది.

# ఈ రాతగాళ్లు సవ్యసాచులు




రెండు చేతులతో సంపాదించే వాళ్లను చూశాం కానీ.. రెండు చేతులతో రాసేపిల్లల్ని చూడాలంటే మధ్యప్రదేశ్ వెళ్లాల్సిందే. సింగ్రౌలీ జిల్లాకు 15 కిలోమీటర్ల దూరంలోని బుధేలా గ్రామంలో వీణావాదిని పబ్లిక్ స్కూల్ ఉంది. 1999 జూలై 8న ఈ పాఠశాలను స్థాపించారు. ఇక్కడి విద్యార్థుల ప్రత్యేకత ఏమిటంటే ఒకేసారి ఐదు భాషల్లో రెండు చేతులను ఉపయోగించి రాయగలరు. ఈ పాఠశాలలో చదివే విద్యార్థులు ఈ ద్విచేతి విద్యలో ఆరితేరారు. హిందీ, ఇంగ్లిష్, సంస్కృతం, ఉర్దూ, స్పానిష్ భాషల్లోప్రావీణ్యులు. అలాంటి శిక్షణ పొంది ఇప్పటివరకు 500 మందికి పైగా ఉత్తీర్ణత సాధించారు.. ఇది భారతదేశంలోనే తొలి సవ్యసాచి పాఠశాలగా గుర్తింపు పొందింది. మహాత్మాగాంధీ, మదర్ థెరిస్సా, ఆల్బర్ట్ ఐన్ స్టీన్, రతన్ టాటా, బిల్‌గేట్స్, సచిన్ టెండుల్కర్, బరాక్ ఒబామా వంటి ప్రముఖులు ఎడమ చేత్తో రాసేవారు. పూర్వ రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ రెండు చేతులతో రాయగల నేర్పరి. ఆయన స్ఫూర్తితో తమ విద్యార్థులకు ఈ సృజనను నేర్పినట్లు ప్రిన్సిపాల్ వృంగద్ శర్మ అంటారు. తొలుత సైనికుడిగా ఉన్న ఆయన రాజీనామా చేసి ద్విచేతి విద్యలో శిక్షణ పొందారు. అప్పుడే ఈ పాఠశాలను నెలకొల్పి చిన్న వయసు విద్యార్థులకు రెండు చేతులతో రాయడం నేర్పించడంప్రారంభించారు. నిరంతర సాధనతో ఈ పాఠశాల విద్యార్థులు కేవలం 11 గంటల్లో 24 వేల పదాలు రాయగలరు. రెండు చేతులతో రాయడం వల్ల గుర్తుంచుకునే సామర్థ్యం పెరుగుతుంది. సమయం కూడా ఆదా అవుతుంది. దీన్ని ఆధ్యాత్మిక సాధనగా ఆయన అభివర్ణించారు. యోగ, ధ్యానం ద్వారా ఇది సాధ్యమవుతుంది. అందుకే రోజూ గంట సేపు స్కూల్లో వీటిని సాధన చేయిస్తారు.

### అనువాద బ్రహ్మలు

విద్యార్థులు ఒకటి నుంచి 100 పదాలు ఉర్దూలో 45 సెకన్లు, రోమన్ లో ఒక నిమిషంలో, దేవనాగరి లిపి ఒక నిమిషంలో రాయగలరు. ఒక నిమిషంలో రెండు భాషల నుంచి 250 పదాలను అనువదించగలరు. నిమిషంలో 17 పదాల వరకు రాయగలరు. వారికి ఒక చేత్తో రెండు పదాల పట్టికను, మరో చేత్తో మూడు పదాల పట్టికను రాస్తే సత్తా ఉంది. కొంతమంది పిల్లలను పలకరించినప్పుడు వారు తమ అనుభవాలను పంచుకున్నారు. మూడోతరగతిలో ఉన్నప్పుడు కుడిచేత్తోనే రాసేవారట. తర్వాత ఎడమచేతి వాటం నేర్చుకున్నారు. ఎనిమిదో తరగతికి వచ్చేసరికి ఒకేసారి రెండు చేతులతో.. అది కూడా ఐదు భాషలను మార్చి మార్చి రాసేప్రావీణ్యతను సంపాదించినట్లు చెప్పారు. మానవ మెదడు రెండు భాగాలుగా విభజించి ఉంటుంది. ఆ రెండింటినీ ఒకేసారి ఉపయోగించగలిగేలా ఉపాధ్యాయులు పిల్లలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. అందుకే ఏకకాలంలో రెండు చేతులతో రాయగలరని మనస్తత్వవేత్తలు చెబుతున్నారు.

# కార్తికేయుని కి షష్ఠి పూజలు

మద్దికేర :- మండల కేంద్రమైన మద్దికేర గ్రామంలో వెలసిన శ్రీసుబ్రమణ్యేశ్వరస్వామి వారికి ప్రత్యేక







పూజలు నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు, ప్రధాన అర్చకులు విజయ ప్రసాద్ యాదవ్ తెలిపారు. చైత్ర శుక్ల షష్ఠి సందర్భంగా గురువారం వేకువ ఝామునే అర్చకుల బృందం స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారన్నారు. విభూదితో ప్రత్యేకంగా అభిషేకం చేసి, ఆభరణాలతోను, వివిధ రకాల పూలమాలలతో సుందరంగా అలంకరణ చేసి, తమలపాకులతొ ఆకుపూజ, ప్రత్యేక అర్చనలు చేశామన్నారు. వివిధ గ్రామాలనుండి విచ్చేసిన భక్తులచే సామూహిక హెూమం చేయించామని ఆయన తెలిపారు. గంధపుష్ప ధూపదీప నైవేధ్యాలు సమర్పించి మంగళహారతి ఇచ్చి భక్తులకు దర్శన భాగ్యం కల్పించామన్నారు. వివిధ గ్రామాలనుండి ఆలయానికి విచ్చేసిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వాదం చేశారు. దాతల సహాయంతొ భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు.

# ప్రకృతి వ్యవసాయం ప్రణాళిక పై మండల స్థాయి సమన్వయ సమావేశం .

పాములపాడు : పములపాడు మండల కేంద్రంలోని వెలుగు ఆఫీస్ నందు వెలుగు సిబ్బంది వ్యవసాయ శాఖ అనుబంధ శాఖ సిబ్బంది ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక సమావేశము నిర్వహించటం జరిగింది. ఈ సమావేశానికి పాములపాడు మండలం వ్యవసాయ అధికారి ఫణీంద్ర రెడ్డి సర్ గారు, వెలుగు ఏ పీ ఎమ్ ఉమా మహేశ్వరి గారు ప్రకృతి వ్యవసాయం మీద ఈ సమావేశానికి హాజరు ఐన వేలుగు సి సి లు, ఆర్ ఎస్ కె ఇన్చార్జి లు, వెలుగు వి ఓ ఓ బి లు, రైతులు మొదలైన వారికి అవగాహన కల్పించటం జరిగింది. ఈ సందర్భంగా మండలవ్యవసాయ అధికారి ఫణీంద్ర రెడ్డి గారు మాట్లాడుతూ రైతులు ప్రస్తుత వ్యవసాయంలో ఎక్కువగా రసాయనిక ఎరువులు మరియు పురుగు మందులు వినియోగిస్తున్నారని తద్వార ఆహార ధాన్యాలు, కూరగాయలు మరియు భూమి కలుషితం అవ్వడం వలన మానవాళి ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. ఆంధ్రప్రభుత్వం ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను మరల్చడానికి ఎంతో చేస్తుందని అన్నారు . మండల వెలుగు ఏ పీ ఎమ్ ఉమా మహేశ్వరి గారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో పండించిన పంటలను ఆహార పదార్థాలుగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటాము అన్నారు. ప్రతి సోమవారం కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం ఏర్పాటు చేయడం జరుగుతుంది అని ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు కొనుగులు చేసుకోవచ్చు అని, భూమి లేని నిరుపేద మహిళలు 365 రోజులు పెరటి తోటలు వేసుకోవాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక మహిళా సంఘాలు మరియు ఆర్ ఎస్ కె



ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకొని పోవాలని అలాగే గ్రామాల్లో ప్రతి రైతు కచ్చితంగా ప్రకృతి వ్యవసాయం చేయడానికి మన అందరి భాగస్వామ్యం ఎంతో ముఖ్యం అని ఎస్ ఆర్ పి నరేంద్ర గౌడ్ తెలుపడం జరిగింది. పీ ఎమ్ డి ఎస్ పద్ధతిలో 25 నుండి 30 రకాల విత్తనాలు విత్తన గుళికలు చేయటం వల్ల కలిగే లాభాలు ఎన్ ఎఫ్ ఏ నాగరాజు వివరించటం జరిగింది. వ్యవసాయ శాఖ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతు సేవా కేంద్రం సిబ్బంది మరియు వెలుగు విఓఏల సమిష్టిగా రైతులకు అవగాహణ కార్యక్రమం నిర్వహించి ఖరీఫ్ 2025 ప్రణాళికను సిద్ధం చెయ్యాలని ఎక్కువ మంది రైతులు అధిక విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయం చేసేవిధంగా అవగావాణ కల్పించి అంతర పంటలు వెయ్యడం వలన కలిగే ఉపయోగాలు పద్ధతలు కూరగాయలు సాగుచేసే విధానం పద్ధతిలో 365 రోజులు భూమిని కప్పి ఉంచే విధానం, నవధాన్యాల సాగు విధానం ప్రాముఖ్యత గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మండల అధికారి ఫణీంద్ర రెడ్డి గారు, ఏ పీ ఎమ్ ఉమా మహేశ్వరి గారు, ఎస్ ఆర్ పి నరేంద్ర గౌడ్, ఎన్ ఎఫ్ ఎ నాగరాజు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వ్యవసాయశాఖ ఆర్ ఎస్ కె సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు,వెలుగు సి సి లు, స్వయం సహాయక సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు అర్బన్ రైతు సేవ కేంద్రం నందు మద్దతు ధర పంటల కొనుగోలు కేంద్రం ప్రారంభించుట.

## శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు)

ఆత్మకూరు : శ్రీశైలం నియోజకవర్గంఆత్మకూరు పట్టణములోని స్థానికఅర్బన్ రైతు సేవ కేంద్రం నందు





శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాలమేరకు ప్రభుత్వం చేపడుతున్నటువంటి.ఏపీ మార్క్ఫ్ ఆధ్వర్యంలో కనీస మద్దతు ధరకు కంది , మినుము , శనగ పంటల కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ శ్రీశైలం దేవస్థానం చైర్మన్ వంగాల శివరామిరెడ్డి , మాజీ ఆత్మ చైర్మన్ కె .గోవిందరెడ్డి , టిడిపి మండల ప్రెసిడెంట్ సి. ప్రసాద్ రెడ్డి , టౌన్ ప్రెసిడెంట్జె .వేణుగోపాల్ గారు , వి ఆర్ ఎస్ పి.ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పి. మల్లికార్జున్ రెడ్డి .మార్ఫెడ్ డిస్టిక్ మేనేజర్ హరినాథ్ రెడ్డి , ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బి. ఆంజనేయ , మండల వ్యవసాయ అధికారి డి .విష్ణువర్ధన్ రెడ్డి , రాజారెడ్డి ,అబ్దుల్లాపురం భాష, రైతు సంఘం అశ్రఫ్ అలీ, రమణారెడ్డి, రైతు సేవా కేంద్రం సిబ్బంది ,మరియు రైతులు పాల్గొనడం జరిగింది . కనీస మద్దతు ధర పంటల వారీగా కందులు రూ 7550 ఒక క్వింటాలుకు, మినుములు రూ 7400 ఒక క్వింటాలుకు, మరియు శనగలు రూ 5650 ఒక క్వింటాలకు కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవడానికి వీలుగా ఉన్నాయని తెలిపారు. అలాగే విత్తన కొనుగోలుకు కావాల్సిన నాణ్యత ప్రమాణాలను గురించి రైతులకు వివరించడం జరిగింది. కావున రైతులు తమ గ్రామాలలోని రైతు సేవ కేంద్రం వద్దకు వెళ్లి పంటలు కొనుగోలు కొరకు రిజిస్ట్రేషన్ చేయించుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గట్కరి ని కలిసిన ఎంపి బైరెడ్డి శబరి.

ఆత్మకూరు : నంద్యాల జిల్లా నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరికేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గట్కరి ని ఈరోజు అనగా గురువారం వారి కార్యాలయంలో కలిసి శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలంలో పలు హైవేల కూడలిలో ఉన్న అండర్పాస్లు, క్రాసింగ్లు నిర్మించాలని అభ్యర్థించడం జరిగింది.



# ఏప్రిల్ 14 తేదీన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి లోపు నంద్యాల నడిబొడ్డులో విగ్రహం ఏర్పాటు చేయాలి.

నంద్యాల : డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం నంద్యాల ప్రధాన సెంటర్లో ఏర్పాటు










చేయకపోతే త్వరలోనే రిలే నిరాహార దీక్షలు చేపడుతాం బీసీ ,ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ, విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలుగా డిమాండ్ ఈ సందర్భంగా మాదిగ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్రభుత్వాలు అధ్యక్షులు బా యికాటి బెనర్జీ మాదిగ,,, వంకిరి. రామచంద్రుడు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి నంద్యాల నడిబొడ్డులో ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం ఏర్పాటు చేయాలని విద్యార్థి యువజన ప్రజా సంఘాలుగా మేము ఎన్నో ధర్నాలు వినతిపత్రాలు రాస్తారోకలు నిరాహార దీక్షలు చేయడం జరిగింది కానీ అధికారులు ప్రజాప్రతినిధులు అలసత్వం వహిస్తున్నారు ప్రజా సంఘాలుగా మా విన్నపము ఏప్రిల్ 14 తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి లోపు విగ్రహము ఏర్పాటు చేయకపోతే రిలే నిరాహారదీక్షలు చేపడతామని హెచ్చరిక తెలియజేస్తున్నాము ఇట్లు ప్రజా సంఘాలు

# రోడ్ల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్ కు వినతిపత్రం అందజేసిన బెంగళూరు కిషోర్.



ఆలూరు : ఆలూరు పట్టణంలో బి టీ, సీసీ రోడ్లు లేక ప్రజలు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్ తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కొరకుతెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం మంగళగిరి నందు పల్లా శ్రీనివాస్ యాదవ్ ని కలిసి ఎస్టిమేషన్ తో కూడిన వినతి పత్రం అందజేశారు. గత నెలలో నారా లోకేష్ మంత్రాలయం పర్యటనలో ఆలూరు పట్టణంలో రోడ్లు, ప్రజలకు కావలసిన వేసవిలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని నారా లోకేష్ ను కోరిన బెంగళూరు కిషోర్ .అత్యవసర రోడ్లు అర్జీ మరియు వాటి తాలూకు ఎస్టిమేషన్స్ ను రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ కు ఇచ్చి ఆలూరులో పట్టణంలో ప్రజలు రోడ్డు లేక సమస్యలు ఎదుర్కొం టు న్నరన్నారు. ఊరి బయట వేసే రోడ్లన్నీ కూడా ఊరి మధ్యలో వేసేటట్టు తగు చర్యలు, చొరవ తీసుకా వాలన్నారు. ఆలూరు ప్రజలకు అభివృద్ధి పథంగా ముందుకు నడిపించాలని కోరిన బెంగళూరు కిషోర్. అందుకు పల్లా శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి వీలైనంత తొందరలో ప్రజా సమస్యలకు పరిష్కారం వచ్చేలా చేస్తానని భరోసా ఇవ్వడం జరిగింద ని జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్ తెలిపారు.

# చెంచుఆర్తి నాగమ్మకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలి.



ఆత్మకూరు : ఈమె పేరు అర్తి నాగమ్మ, వయస్సు 50 సంవత్సరాలు,నంద్యాల జిల్లా, ఆత్మకూరు డివిజన్ లోని కొట్టాల చెరువు చెంచుగూడెం.భర్తను కోల్పోయి,గత 12 సంవత్సరాల నుంచి ఒంటరి మహిళగా జీవనం కొనసాగిస్తూ,ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుంది,ఒక కుమారుడు వికలాంగుడు.ఈమెకు ఒక చెయ్యి విరిగింది,పనులు లేక జీవనోపాధి లేక ఆర్థికంగా చాలా థ్ ఇబ్బందులు పడుతుంది.అదేవిధంగా ఈమెకు ప్రభుత్వము వారు వితంతువు పింఛన్ మంజూరు చేయాలని మనవి. జవహార్ నాయక్. గిరిజన సంక్షేమ సంఘం నాయకులు.

# జూన్ 15 న నెల్లూరు లో బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదిక :- యంకె నాగరాజు రావు



: పత్తికొండ :- జూన్ 15 వతేదిన నెల్లూరు లొ బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదిక ను ఏర్పాటు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర సంయుక్త కార్యదర్శి యంకె నాగరాజు రావు తెలిపారు. గురువారం పత్తికొండ మండలం రామచంద్రాపురం గ్రామంలోని స్వగృహంలొ ఆయన మాట్లాడుతూ ఏడవ రాష్ట్ర స్థాయి బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదిక ను నెల్లూరు లొ నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరామరాజు సూచించారని తెలిపారు. శ్రీ గాయత్రి కళ్యాణమస్తు బ్రాహ్మణ ఉచిత వివాహ సమాచార కేంద్రం ఆధ్వర్యంలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బ్రాహ్మణ సేవా సంఘాల సమితి మరియు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య సంయుక్త సహకారంతొ నెల్లూరు-2 బాలాజీ నగర్ లోని యస్వియన్ త్యాగరాజు కళ్యాణ మండపం లొ ఈ వివాహ పరిచయ వేదిక ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలోని బ్రాహ్మణ వధూవరుల తల్లితండ్రులు ఈ వివాహ పరిచయ వేదిక ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ వివాహ పరిచయ వేదిక కు విచ్చేసే బ్రాహ్మణ వధూవరులకి తల్లితండ్రులకి నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి, పరిచయ వేదిక ఆర్గనైజర్ ఇసుకపల్లి కామేశ్వర ప్రసాద్ అన్ని వసతులు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ వివాహ పరిచయ వేదిక కు వచ్చేవారు 7901354004 నెంబర్ ను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.




# ప్రత్యేక ఆధార్ క్యాంప్ విజయవంతానికి అంగన్వాడి, సచివాలయ సిబ్బంది బాధ్యతగా పనిచేయండి..!!

## సచివాలయాల తనిఖీల్లో రికార్డులు పరిశీలన..!!

## ప్రభుత్వ సర్వే పూర్తి చేయండి..!!

## కే వి బి పురం మండలం ఎంపీడీవో రాధా రాణి



కెవిబిపురం : ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు కే వి బి పురం మండలంలో 2025 ఏప్రిల్ మూడో తేదీ నుంచి 11వ తేదీ వరకు జరుగు ప్రత్యేక ఆధార్ క్యాంప్ విజయవంతానికి అంగన్వాడి సిబ్బంది సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కెవిబిపురం మండలం ఎంపీడీవో రాధా రాణి సూచించారు. గురువారం ఎంపీడీవో రాధా రాణి మండలంలోని ఎంఏ రాజుల కండ్రిగ కోవనూరు తిమ్మసముద్రం సచివాలయాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆ సచివాలయ పరిధిలో ప్రత్యేక ఆధార్ క్యాంప్ నిర్వహిస్తున్న నేపథ్యంలో 0.6 సంవత్సరంలోపు పిల్లలకు ప్రత్యేక ఆధార్ క్యాంపు ద్వారా ఎన్రోల్మెంట్ చేయుటలో బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆధార్ క్యాంప్ నిర్వహణ మరియు ప్రజా రకాలైన





ప్రజా ప్రయోజనాల సర్వే నిర్వహణ తలపెట్టిన నేపథ్యంలో సర్వే నిర్వహణ కూడా పూర్తయినట్లు కృషి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆ రికార్డులను పరిశీలించారు సిస్టం పని తీరును పరిశీలించారు ప్రజలకు ఎల్లవేళలా సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేయకపోతే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా వేసవికాలం కాబట్టి తాగునీటి సమస్య ఏ పంచాయతీలో గానీ ఏ గ్రామంలో గాని ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# చంద్రన్న ప్రభుత్వం లో అభివృద్ధికి పట్టం

## ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

## వరదయ్యపాలెం మండలం లో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన



వరదయ్య పాలెం మార్చి 3: ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. గురువారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వరదయ్యపాలెం మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ మరియు ప్రారంభోత్సవాల్లో చేపట్టారు. ఉదయం 10.00 గంటలకు చిన్న పాండూరు పంచాయతీ వి కె ఆర్ వై కాలనీకి చేరుకొని ఉపాధి హామీ నిధులు రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డును ఎమ్మెల్యే



ప్రారంభించారు. తదుపరి చిన్న పాండూరు లో పోలేరమ్మ గుడి దగ్గర ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పశు వుల నీటి తొట్టె నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేస్తారు. అక్కడ నుండి పెద్దపాండూరు గ్రామంలో ఉపాధి హామీ నిధులు రూ.9.00 లక్షలతో నిర్మించిన నూతన సిమెంట్ రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొంన్నారు. అనంతరం కంబాకం పంచాయితీ చెన్న వారి పాలెంలో ఉపాధి హామీ నిధులు రూ.10 లక్షలతో నిర్మించిన నూతన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. వరదయ్య పాలెం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో విద్యుత్ శాఖ నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. చివరగా ఇందిరా నగర్ లో ఉపాధి హామీ నిధులు రూ.2.30 లక్షలతో నిర్మించిన నూతన క్యాటిల్ షెడ్ (పశువుల కొట్టం) ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. తమ ప్రభుత్వం ఏర్పడ్డ 10 నెలల్లోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కనీవినీ ఎరగని రీతిలో శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మంత్రి లోకేష్ నేతృతంలో సత్యవేదు నియోజకవర్గ అభివృద్ధి వేగంగా చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అన్నీ శాఖల అధికారులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు,

# ఆ లెటర్ నా భర్తనే వ్రాశాడు.

నా మేనల్లుళ్లను విచారణ పేరుతో ఇబ్బందులు పెడుతున్నారు.

కటిక రెడ్డి పద్మావతి.



పులివెందుల : మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి కేసు ఒక సంచల మేనని చెప్పుకోవాలి. ఈ కేసు రోజుకో మలుపు తిరుగుతూ కొత్త పుంతలు తొక్కుతూనే ఉంది. గురువారం వివేకానంద రెడ్డి కేసులో ఉన్న కసునూరు శ్రీనివాసులు రెడ్డి భార్య కటిక రెడ్డి పద్మావతి విలేకరులతో మాట్లాడారు. ఈ కేసులో తన భర్త శ్రీనివాసరెడ్డి ఆత్మహత్య చేసుకున్నప్పటి నుంచి ముందు నిందితుడని ఆ తర్వాత అనుమానితుడని ఇప్పుడు సాక్షిగా పరిగణిస్తున్నామని పోలీసులు పేర్కొంటున్నారన్నారు తన భర్త రాసిన లెటర్ అనుమానాస్పదంగా ఉందని పోలీసులు పేర్కొంటున్నారన్నారు . నిద్ర మాత్రలు మింగి ఉండడం చేత తన మేనల్లుళ్లు రమణారెడ్డి, పరమేశ్వర్ రెడ్డి ,గంగాధర్ రెడ్డి , శివరాఘవ రెడ్డి జగదీశ్వర్ రెడ్డిలను పోలీసులు లెటర్ కు సంబంధించి పలుమార్లు పిలిచి వేధిస్తున్నారని సమయం కాని సమయాలలో పిలిచి మరి అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు ముందుగా పోలీసులు లెటర్ కు సంబంధించి విచారణ మాత్రమే చేస్తామని చెప్పి ఇప్పుడు అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు తన భర్త మృతిపై తనకు ఎలాంటి అనుమానాలు లేవని ఆమె పేర్కొన్నారు. తన భర్త నిద్ర మాత్రలు మింగినప్పుడు తానే తన మేనల్లులకు ఈ విషయాన్ని చెప్పి తనను రక్షించమని పంపించినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ విషయంలో పదే పదే తమను ఇబ్బంది పెడితే న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి ఉంటుందని ఆమె పేర్కొన్నారు.

## క్లీన్ ఎయిర్ సిటీగా కడప ఎంపిక కావడం హర్షణీయం

పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి



వేంపల్లె : కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ తాజాగా విడుదల చేసిన గాలి నాణ్యత నివేదికలో 42 పాయింట్లతో కడప నగరం రాష్ట్రంలోనే అత్యంత క్లీన్ ఎయిర్ సిటీగా ఎంపిక కావడం హర్షణీయం, అభినందనీయమని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ క్లీన్ ఎయిర్ సిటిగా 52 పాయింట్లతో నెల్లూరు రెండవ స్థానంలో ఉండగా 56 పాయింట్లతో కర్నూల్, ఒంగోలు 3వ స్థానంలో ఉందన్నారు. అలాగే 120 పాయింట్లతో విశాఖ అట్టడుగున వుండడం గమనార్హం అన్నారు. కడప మెప్మాకు గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కడం హర్షణీయం అన్నారు. కడప జిల్లాలోని చెన్నై - ముంబై రైలు మార్గం లో ఉన్న ఒంటిమిట్ట రైల్వే స్టేషన్ ను ఆధునీకరించి, అక్కడ అన్ని రైళ్లను నిలుపాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఒంటిమిట్టలో అతి పురాతనమైన శ్రీ కోదండ రామ స్వామి దేవాలయం వుందని అందువల్ల ఒంటిమిట్ట రెండవ అయోధ్య గా పేరు గాంచిందని చెప్పారు. ఒంటిమిట్టను ఆంధ్రా భద్రాచలమని కూడా పిలుస్తారని తెలిపారు. శ్రీరామ భక్తులు నిత్యం తండోప తండాలుగా తరలి వస్తుంటారని తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఒంటిమిట్టలో శ్రీ రామ నవమి ఉత్సవాలు నిర్వహిస్తూ వుందని తెలిపారు. ఇక్కడ రైల్వే స్టేషన్ వున్నప్పటికీ రైళ్లు ఆగనందున దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కాబట్టి ఒంటిమిట్ట రైల్వే స్టేషన్ ను ఆధునీకరించి తిరుమల, వెంకటాద్రి, రాయలసీమ, గుంటూరు ఎక్స్ ప్రెస్ తో పాటు అన్ని రైళ్లు ఆగేటట్లు రైల్వే శాఖ, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి తీసుకోవాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. అనంతరం వేంపల్లెలో ధనలక్ష్మి మెడికల్ స్టోర్స్ యాజమాని సుబ్రమణ్యం మృతి చెందడంతో ఆయన భౌతికాయానికి తులసిరెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, సుబ్రమణ్యం, అమర్నాథ్ రెడ్డి, నాగరాజు, వినయ్, రమణలు ఉన్నారు.

## ప్రసిద్ధిగాంచిన వెంకటేశ్వర ఆలయానికి కళంకితం తెచ్చేలా వ్యవహరించిన ఈఓ నరసింహారెడ్డి పై కేసు నమోదు చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలి

బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి, రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చిందనూరు నాగరాజు



అనంతపురం,: రాయదుర్గం పట్టణం కోటలో వెలసిన 400 ఏళ్ల చరిత్ర కలిగిన అతి పురాతన ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘోర అపచారం జరిగిందని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు ఆవేదన వ్యక్తం చేశాడు. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా ఈవో నరసింహారెడ్డి వ్యవహరించడం దుర్మార్గమన్నారు. అనంతపురం జిల్లా ప్రెస్ క్లబ్ లో జిల్లా అధ్యక్షులు కాసాని నాగరాజు మరియు బీసీ సమన్వయ కమిటీ అధికార ప్రతినిధి శ్రీరాములు,జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప,ఆర్యవైశ్య మహాసబ,రాయలసీమ ఇంచార్జి చంద్ర మహేష్ తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. విగ్రహాలు కదులుతున్నాయన్న సాకుతో పై అధికారులకు,స్థానిక భక్తులకు ఎటువంటి సమాచారం కూడా ఇవ్వకుండా విగ్రహాలను తీసి ఎవరికి తెలియకుండా పున ప్రతిష్టించడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. పాలకమండలి చైర్మన్ అధికారికంగా కాకపోయినప్పటికీ తానే చైర్మన్ అంటూ దగ్గరుండి విగ్రహాలను తీసి ప్రతిష్టించే అధికారం ఆ నాయకుడికి ఎవరిచ్చారు అంటూ ప్రశ్నించారు. కనీసం ఈవో కూడా ఆ సమయంలో అక్కడ లేకపోవడం వివిధ అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. విగ్రహాలను తీసి ఏమి చేశారు అన్న విషయం సీసీ కెమెరా ఫుటేజీలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విగ్రహాలను తీసిన సమయంలో విగ్రహాల కింద ఉన్న నిధులు దొరికినట్లుగా ప్రజల్లో జోరుగా చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. ఇంతటి ప్రాచుర్యమున్న ఆలయంలో విగ్రహాలను సాధారణ మనుషులు సైతం తాకడంతో అపచారం జరిగినట్లు ప్రజలు,భక్తులు చర్చించుకుంటున్నారన్నారు. రాయదుర్గం కి కీడు తెచ్చేలా ఈవో వ్యవహరించాడని తీవ్రంగా విమర్శించారు. భక్తులకు పై అధికారుల కు నిజ నిర్ధారణలు తెలిపేలా తక్షణమే సిసి కెమెరా ఫుటేజీ వీడియోలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆలయ ఈవో నరసింహారెడ్డి పై కేసు నమోదు చేసి తక్షణమే సస్పెండ్ చేయాలని చిందనూరు నాగరాజు డిమాండ్ చేశాడు. రాయదుర్గం కు కీడు జరగకుండా తిరిగి ఆలయంలోని విగ్రహాలను పునః ప్రాణ ప్రతిష్ట జరిగేలా శాస్త్రబద్ధంగా అందరి సమక్షంలో నిర్వహించి ఆ దేవదేవుడి కరుణాకటాక్షాలు ప్రజలపై ఉండేలా యజ్ఞ యాగాలు నిర్వహించాలని కోరారు. ప్రజలు భక్తుల్లో ఆలయంలో జరిగిన కీడుపై ఇంత చర్చ జరుగుతున్నప్పటికీ సంబంధిత బ్రాహ్మణ వర్గాలు, విశ్వహిందూ పరిషత్ పెద్దలు గాని,కూటమి మాజీ ఎమ్మెల్యే,ప్రస్తుత ఎమ్మెల్యే,ప్రతిపక్ష నాయకుడుగాని కనీసం నోరు మెదపకపోవడం ఏంటో అర్థం కావడం లేదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు హరి,రత్నమ్మ,జీలాన్ తదితర బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీసిటీని సందర్శించిన రష్యన్ ఫెడరేషన్ కాన్సుల్ జనరల్

- పెట్టుబడి అవకాశాల పరిశీలన



శ్రీసిటీ : చెన్నైలోని రష్యన్ ఫెడరేషన్ కాన్సుల్ జనరల్ వాలెరీ ఖోడ్‌జేవ్ గురువారం శ్రీసిటీని సందర్శించారు. కాన్సుల్ జనరల్, ఆయనతో పాటు విచ్చేసిన అధికారుల బృందానికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సాదర స్వాగతం పలికారు. ఇండో-రష్యన్ వాణిజ్య సంబంధాలు మరింత బలపడేందుకు, వ్యాపార సహకారాన్ని పెంపొందించడంలో ఈ పర్యటన అత్యంత కీలకమైనదిగా రవీంద్ర సన్నారెడ్డి వ్యాఖ్యానించారు. ఇప్పటికే రష్యన్ సంస్థ కుయిబిషెవ్ అజోట్ పరిశ్రమ ఇక్కడ ఏర్పాటైనట్లు గుర్తుచేసిన ఆయన, ఈ సందర్శన ఫలితంగా మరిన్ని రష్యన్ పరిశ్రమలు భారత మార్కెట్‌కు తమ ప్రధాన స్థావరంగా శ్రీసిటీని ఎంచుకుంటాయన్న విశ్వాసం వ్యక్తం చేశారు. శ్రీసిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) ఆర్.శివశంకర్, ప్రెజెంటేషన్ ద్వారా శ్రీసిటీ మౌళిక సదుపాయాలు, వ్యాపారానుకూల వాతావరణం, వేగవంతమైన అభివృద్ధి గురించి కాన్సుల్ జనరల్ కు వివరించారు. అలాగే వివిధ రంగాలలో పెట్టుబడి అవకాశాలు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అందించే ఆర్థిక ప్రయోజనాలు, శ్రీసిటీలో పరిశ్రమలు ఏర్పాటు వలన కలిగే ఇతర ప్రయోజనాలను ఆయన హైలైట్ చేశారు. శ్రీసిటీ ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలు, వ్యాపార అనుకూల వాతావరణం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన వాలెరీ ఖోడ్జేవ్, ఒక ప్రధాన వ్యాపార గమ్యస్థానంగా దాని సామర్థ్యాన్ని ప్రశంసించారు. శ్రీసిటీకి ఉన్న బహుళ ప్రయోజనాల దృష్ట్యా, విభిన్న తయారీ రంగాలకు చెందిన మరిన్ని రష్యన్ కంపెనీలు ఇక్కడ పెట్టుబడి అవకాశాలను అన్వేషించే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. చర్చల సందర్భంగా శ్రీసిటీ గురించిన వివిధ అంశాలపై ఆరా తీసిన రష్యన్ అధికారులు, శ్రీసిటీ ఏర్పాటు, ప్రభుత్వం అందించే వ్యాపార ప్రోత్సాహకాలు, ట్యాక్స్ మినహాయింపులు, కస్టమ్స్ విధానాలపై ప్రశ్నల ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# బఫర్ తో సంబంధం లేకుండా రేషన్ డీలర్లకు బియ్యం సరఫరా చేయాలి

డీలర్లకు బియ్యం తక్కువ ఇస్తే అది

లబ్ధిదారులపై ప్రభావం పడుతుంది

2జిల్లాల పౌరసరఫరాల శాఖ అధికారులకు

ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

డీఎస్ఓలు, డిఎంలు ఇతర అధికారులతో ఎమ్మెల్యే సమావేశం

గత ప్రభుత్వంలోని శాపాలు ఇప్పటికీ

వెంటాడుతున్నాయన్న సునీత

ఇప్పటి వరకు ఈ.కే.వై.సి చేయించుకోని

రేషన్ కార్డుదారులు ఖచ్చితంగా ఈకేవైసి చేయించుకోవాలి





రాప్తాడు నియోజకవర్గం, : బఫర్ తో సంబంధం లేకుండా రేషన్ డీలర్లకు బియ్యం సరఫరా చేయాలని అధికారులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాలకు సంబంధించిన పౌరసరఫరాల శాఖ అధికారులతో ఆమె అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఎస్ఓలు, డిఎంలు, 6మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు, సిఎస్డిటిలు పలువురు రేషన్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు. ముఖ్యంగా రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో బఫర్ పెండింగ్లో ఉంచడం వల్ల ఆ ప్రభావం ప్రస్తుతం ఉన్న రేషన్ డీలర్ల పై పడుతోందని.. ఇటీవల డీలర్లు ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. ప్రతి నెలా బఫర్‌స్టాకుతో రేషన్ బియ్యం తక్కువ క్వింటాళ్లు సరఫరా చేస్తున్నారని, ఇలాగైతే ప్రజలకు ఎలా పంపిణీ చేసేదని వాపోయారు. ప్రతినెలా రేషన్ బియ్యంలో స్టాకు తక్కువగా వస్తున్నాయని, ప్రతి బస్తా మీద నాలుగు నుంచి ఐదు కేజీలకు పైగా తక్కువగా వస్తున్నాయని ఎమ్మెల్యే సునీత కు వివరించారు ఇదే అంశాలను అధికారులతో ఆమె చర్చించారు. బఫర్ తో సంబంధం లేకుండా రేషన్ డీలర్లకు బియ్యం సరఫరా చేయాలన్నారు మీరు బియ్యం తక్కువ ఇస్తే డీలర్లు కూడా లబ్ధిదారులకు అందించలేరని అంతిమంగా అది ప్రజలపై ప్రభావం పడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. స్టాక్ పాయింట్లలో తూకాలు కచ్చితంగా ఉండాలని ఎవరైనా మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎండియు వాహనదారులకు ప్రతినెల డబ్బులు చెల్లిస్తున్నప్పటికీ ఇంటింటికి రేషన్ సరఫరా చేయకపోవడం వంటి అంశాల గురించి కూడా చర్చించారు. ఈ సమస్య రాష్ట్ర వ్యాప్తంగా ఉండటంతో తాము ఉన్నతాధికారులకు పౌరసరఫరాల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు. త్వరలో కొత్త రేషన్ కార్డులు వస్తాయని, అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందేలా చూడాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. ఇప్పటి వరకు ఈ.కే.వై.సి చేయించుకోని రేషన్ కార్డుదారులు ఖచ్చితంగా ఈకేవైసి చేయించుకోవాలని, అదే సమయంలో రేషన్ డీలర్ల సమస్యలను కచ్చితంగా పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు.

# లక్ష్య, ముస్కాన్, కాయకల్ప లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలి.

జిల్లాలోని వైద్య అధికారులు, సిబ్బంది అందరికీ

క్వాలిటీ శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలి.

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.





అనంతపురం,: లక్ష్య, ముస్కాన్, కయకల్ప లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని,జిల్లాలోని వైద్య అధికారులు, సిబ్బంది అందరికీ క్వాలిటీ శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. గురువారం స్థానిక అనంతపురం కార్యాలయంలోని డి ఎం అండ్ హెచ్ ఓ ఛాంబర్ నందు డిఎంహెచ్ఓ , డిసిహెచ్ఎస్, జి జి హెచ్ అడ్మినిస్ట్రేటర్, ఈఈ ఏపీఎంఎస్ఐడిసి, ఏడి డ్రగ్, జిల్లా నాణ్యత బృందం,ఆన్‌లైన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏరియా హాస్పిటల్స్ మెడికల్ సూపరింటెండెంట్‌లు మరియు లు మరియుల మెడికల్ ఆఫీసర్లు తో జిల్లా నాణ్యత హామీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భారతదేశంలోని ఆరోగ్య వ్యవస్థలలో నాణ్యతను నిర్ధారించడం కోసం నేషనల్ క్వాలిటీ ఇన్సూరెన్స్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, జాతీయ ఆరోగ్య మిషన్ యొక్క ఉద్దేశం అందరికీ అందుబాటులో సరసమైన మరియు నాణ్యత మైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడమే లక్ష్యంగా నేషనల్ క్వాలిటీ అస్సూరెన్స్ ప్రోగ్రాంను ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. నందు కాయకల్ప, లక్ష్య, స్వచ్ఛ స్వస్థ్ సర్వత్ర, మేరా హాస్పిటల్ ఆరోగ్య వ్యవస్థల్లో నాణ్యత ను నిర్ధారించడం, ఆరోగ్య వ్యవస్థల అంతట బెంచ్ మార్కులను రూపొందించడానికి ఉపయోగపడే సూచనలు అందిస్తుందని తెలిపారు. జిల్లాస్థాయి క్వాలిటీ అస్సూరెన్స్ కమిటీ మీటింగ్ ప్రతి మూడు నెలలకు ఒకసారిమొదటి గురువారం నిర్వహించాలని అన్నారు. ఖాళీల జాబితా మరియు జనరల్ సెక్షన్ ఖాళీల జాబితా నివేదికలు తయారు చేయాలని, అలాగే మెడికల్ సూపరింటెండెంట్లు %ు% మెడికల్ ఆఫీసర్లకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నందు వచ్చే శుక్రవారం సాయంత్రం 4 గంటలకు అనంత అభ్యాస్‌లో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జి జి హెచ్ అనంతపురం నందు లక్ష్య మరియు ముస్కాన్ సర్టిఫికెట్ల ను పొందేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని ఈ సర్టిఫికెట్లు సాధించేందుకు దరఖాస్తు చేసుకోవాలని అడ్మినిస్ట్రేటివ్ అధికారికి ఆదేశించారు. 2025 -26 ఆర్థిక సంవత్సరానికి మొదటి త్రైమాసికం లో లక్ష్యాలను సాధించే విధంగా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఆసుపత్రుల పరికరాలు,సౌకర్యాల వారీగా ఫండ్ వినియోగం జరిగే విధంగా చూడాలని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇన్‌స్ట్రుమెంట్స్ ఎక్విప్‌మెంట్స్, అన్ని హాస్పిటల్స్ కోసం అనాలిసిస్





చేయాలన్నారు. నాణ్యమైన ధృవీకరణ పత్రాలు పొందడానికి వైద్యాధికారులు, సూపరింటెండెంట్, క్వాలిటీ కమిటీలు ఆరోగ్య సిబ్బంది అందరికీ అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, శిక్షణ ఇచ్చేందుకు ఒక నోడల్ అధికారిని నియమించాలని, జిల్లా నాణ్యత బృందానికి క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి వాహన ఇతరత్రా సదుపాయాలను కల్పించాలని అన్నారు. ఏప్రిల్ 8న జరగబోయే కార్యక్రమంలో కింద ధృవీకరించబడిన 13 సౌకర్యాల కోసం సర్టిఫికేట్‌లను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని పామిడి, గుంతకల్లు ఆసుపత్రులపై వచ్చిన కంప్లైంట్లను వాట్సాప్ ద్వారా డిసిహెచ్ఎస్ దృష్టికి పంపడం జరిగిందని, కళ్యాణదుర్గం సంబంధించిన సమస్యను జనవరి 28 మాసంలో పంపడం జరిగిందని, గుంతకల్లు సంబంధించి అంబులెన్స్ విషయంలో సమస్య ఉందని వాటిపై కూడా ఇంతవరకు ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని అధికారులపై మండిపడ్డారు. జిల్లాలోని వైద్య అధికారులు, ఇతర శాఖల అధికారులతో,సిబ్బంది అందరూ సమన్వయం చేసుకొని పనిచేయాలని ఆదేశించారు. ఇలాంటి అలసత్వం వహించిన గట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులకు తెలియజేశారు. జిల్లాలో పని చేసినంత కాలం క్రమశిక్షణతో పని చేయాలని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనంతపురం జిల్లాకు ఎక్కువ సర్టిఫికెట్లు సాధించే విధంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని తెలిపారు. అనంతరం ఐఎస్ఓ గుర్తింపు పొందిన డి ఎం హెచ్ ఓ కార్యాలయానికి 9001:2015 సర్టిఫికేట్ గుర్తింపు లభించడంతో గ్లోబల్ మేనేజ్మెంట్ సర్టిఫికేషన్ సర్వీసెస్ సంస్థకు అందించిన సర్టిఫికెట్ ను డి ఎం అండ్ హెచ్ ఓ ఈ బి దేవి గారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ ఈ బి దేవి, డి సి హెచ్ ఎస్ పాల్ రవికుమార్, జి జి హెచ్ ఎస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మల్లికార్జున్, ఏపీ ఎస్ఎంఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, జిల్లా నాణ్యత బృందం అధికారులు స్టీఫెన్, శైలజ, ల మెడికల్ అధికారులు, తదితరసిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం కింద 2025-26 ఆర్థిక సంవత్సరంలో 1 కోటి 20 లక్షల పనిదినాలు కల్పించనున్నాం

-రూ.375 కోట్లను వేతనాల రూపంలో చెల్లించేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం

- 2024-25 లో జిల్లాలో 2.12 లక్షల కుటుంబాలకు 109.25 లక్షల పనిదినాలు కల్పించి, రూ. 287.01 కోట్లను వేతనాల రూపంలో ఉపాధి కూలీలకు చెల్లించాం

- ఉపాధి హామీ పనులను జాబ్ కార్డుదారులు విరివిగా ఉపయోగించుకోవాలి

- ప్రెస్ మీట్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం, : అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో 2024-25వ ఆర్థిక సంవత్సరంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సాధించిన ప్రగతి మరియు 2025-26వ ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే పనులపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం విజయవంతంగా అమలు చేయడం ద్వారా మరియు కూలీలకు ఉపాధి, గ్రామీణ ప్రాంతాలలో మౌళిక సదుపాయాల కల్పన మరియు సుస్థిర ఆస్తుల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ పథకం మౌళిక సదుపాయాల కల్పన మరియు సుస్థిరమైన ఆస్తుల ఏర్పాటుకు ఒక వరంలాంటిదన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన ప్రగతికి సంబంధించి జిల్లాలో 2.12 లక్షల కుటుంబాలకు 109.25 లక్షల పనిదినాలు కల్పించి, 287.01 కోట్ల రూపాయలను వేతనాల రూపంలో ఉపాధి కూలీలకు చెల్లించడం జరిగిందని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద నీటి నిల్వ మరియు సంరక్షణ పనుల కింద 238 చెరువుల యందు పూడిక తీత పనులు, 575 సేద్యపు నీటి కుంటలు, 1,276 కొండల యందు నీటి నిల్వ కందకాలు, 2,347 డగ్ అవుట్ పాండ్స్, 374 పంట కాలువలలో పూడిక తీత పనులు చేపట్టామన్నారు. మౌలిక వసతులకు సంబంధించి 194.57 కిలోమీటర్ల సిసి రోడ్లను 73 కోట్ల 86 లక్షల 18 వేల రూపాయలతో, 10.39 కిలోమీటర్ల బిటి రోడ్లను 4 కోట్ల 85 లక్షల 60 వేల రూపాయలతో, 7.25 కిలోమీటర్ల సిసి డ్రైన్స్ ను మూడు కోట్ల 93 లక్షల 60 వేల రూపాయలతో, 1,437 పశువుల షెడ్లను 29 కోట్ల 16 లక్షల 90 వేల రూపాయలతో చేపట్టడం జరిగిందని తెలిపారు. పశువుల షెడ్లకు సంబంధించి రాష్ట్రంలో అనంతపురం జిల్లా రెండవ స్థానంలో ఉందన్నారు. జిల్లాలో గత సంవత్సరం పూర్తి చేసిన నీటి నిల్వ మరియు సంరక్షణ పనుల ద్వారా 1.74 %వీజ% ల నీటిని భూగర్భ జలాలుగా పెంపొందించడం జరిగిందన్నారు. ఉద్యాన పంటలకు సంబంధించి 8051.94 ఎకరాలలో (3220.77 హె.) విస్తీర్ణములో ఉద్యాన పంటలలో వివిధ రకాలైన మామిడి, దానిమ్మ, బత్తాయి, జామ, నేరేడు మొదలగు పండ్ల తోటల పెంపకము చేపట్టడం జరిగిందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరం లో 120.00 లక్షల పనిదినాలు కల్పించి 375.00 కోట్ల రూపాయలు వేతనాల రూపంలో చెల్లించడానికి లక్ష్యముగా నిర్దేశించుకున్నామన్నారు. 2025-26 మొదటి త్రైమాసికములో భాగంగా ఏప్రిల్ నెలకు 24.62 లక్షల పనిదినాలు, మే నెలకు 32.59 లక్షలు, జూన్ నెలకు 10.79 లక్షల పనిదినాలు కలిపి మొత్తం 68.00 లక్షల పనిదినాలు పూర్తి చేసేందుకు లక్ష్యముగా నిర్దేశించామన్నారు. అలాగే 8,000 ఎకరాలలో పండ్లతోటల పెంపకము చేపట్టనున్నామన్నారు. ఉపాధి హామీ కింద పనులు జరుగుతున్న ప్రాంతంలో కూలీలకు అవసరమైన నీడ ఏర్పాటు, తాగునీటి సౌకర్యం, మజ్జిగ అందించడం, ఫస్ట్ ఎయిడ్ కిట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఉద్యాన పంటలకు సంబంధించి ఉపాధి హామీ, ఎమ్ఐడిహెచ్ (ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫ్ హార్టికల్చర్) పథకాలు ఉన్నాయని, దాని కింద 1,500 హెక్టార్లలో ఉద్యాన పంటలను క్రాప్ సబ్సిడీ, ప్లాంట్ మెటీరియల్ ఇస్తూ ప్రోత్సహిస్తున్నామన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరం లక్ష్యాలు మరియు కార్యాచరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 646 పశువుల నీటితొట్టెల నిర్మాణాలు, 31 చెరువుల పునరుద్ధరణ పనులు, 9 వేల ఫారం పాండ్స్ నిర్మాణాలు, 93 కిలోమీటర్ల మేర సప్లై మరియు ఫీడర్ చానల్ యందు పూడిక తీత పనులు, సగటు వేతనంలను “పంచ ప్రాధాన్యతలు” గా నిర్దేశించుకొని రాబోవు మూడు మాసాలకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. సగటు వేతనం రూ.307/- పొందే విధంగా గ్రూప్ మార్కింగ్ ఇచ్చి పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నీటి నిల్వ మరియు భూసార సంరక్షణ పనులను చేపట్టి భూగర్భ జలాలు పెంపొందించేందుకు, రైతులకు సుస్థిర ఆదాయ వనరులను కల్పించుటలో భాగంగా పండ్లతోటల పెంపకం, మౌలిక వసతులలో భాగంగా సిసి రోడ్లు, బిటి రోడ్లు, సిసి డ్రైన్స్, పశువుల తొట్టెలు మొదలకు పనులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. ఉపాధి హామీ పనులను జాబ్ కార్డుదారులు విరివిగా ఉపయోగించుకోవాలని, తద్వారా ఆదాయం పొందాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జలశక్తి అభియాన్ ను దేశంలో 151 జిల్లాలలో అమలు చేయడం జరుగుతోందని, అనంతపురం జిల్లాలో కూడా ఈ పథకం కింద నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలు పెంపొందించే చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో 109 కోట్లతో 6,948 పనులను పూర్తి చేసి దేశంలో 11వ స్థానంలో నిలిచామన్నారు. స్వర్ణ ఆంధ్ర కింద వ్యక్తిగత సోక్ పిట్ల నిర్మాణంలో 5వ స్థానంలో, కమ్యూనిటీ సోక్ పిట్ల నిర్మాణంలో 2వ స్థానంలో ఉన్నామన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్లె పుష్కరిణి కార్యక్రమం తీసుకొచ్చారని, ఇందులో భాగంగా ఒక మండలానికి ఒక చెరువుని శుభ్రం చేసి ప్లాంటేషన్ చేపట్టి ఆహ్లాదకరంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2024-25 రబీకి గాను జిల్లాలో ఏడు మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని, జిల్లాలో తీవ్ర ప్రభావిత ప్రాంతాలైన బెలుగుప్ప, గుంతకల్లు, పెద్దవడుగూరు, తాడిపత్రి, యల్లనూరు, యాడికి మండలాలు, మధ్యస్తంగా ప్రభావితమైన విడపనకల్లు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. జిల్లాలో భూగర్భ జలం సరాసరిగా 13 మీటర్లలో ఉందని, దానిని రాష్ట్ర ముఖ్యమంత్రి సూచించిన విధంగా 8 మీటర్ల కన్నా తక్కువ తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో ప్రజల భాగస్వామ్యం కూడా తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఈరోజు, రేపు అనంతపురం జిల్లాలో బలమైన గాలులు, ఉరుములు, మెరుపులు, వర్షం వచ్చే అవకాశం ఉందని వచ్చిన హెచ్చరికల నేపథ్యంలో జిల్లా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ ప్రెస్ మీట్ లో డ్వామా పిడి సలీమ్ భాష, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, తదితరులు పాల్గొన్నారు.

## రూ.7.50 కోట్లతో రహదారుల
# అభివృద్ధికి నిధులు మంజూరు

రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్



అనంతపురం, : జిల్లాలోని ఆర్‌బి పరిధిలో ఉన్న ప్రధాన రాష్ట్ర, జిల్లా రహదారుల అభివృద్ధికి రూ.7.50 కోట్ల నిధులు మంజూరు కావడం జరిగిందని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ తెలిపారు. రహదారుల అభివృద్ధికి తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జిల్లాలోని రహదారుల అభివృద్ధిలో భాగంగా ఆర్‌బి పరిధిలో గల మూడు రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యాయన్నారు.ప్రధాన జిల్లా రహదారి అయిన ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని హవలిగి రహదారి నుండి ఉరవకొండ వరకు 15/620 నుండి 19/620 వరకు రహదారి మెరుగుదలలో భాగంగా 4 కిలోమీటర్ల రహదారికి 2 కోట్ల రూపాయల నిధుల మంజూరయ్యాయని తెలిపారు.ప్రధాన జిల్లా రహదారి అయిన ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని రామసాగరం నుంచి బోరంపల్లి వరకు 19/5 నుంచి 23/0 వరకు 3.5 కిలోమీటర్ల రహదారికి 1 కోటి 50 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయన్నారు.రాష్ట్ర రహదారి అయిన ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని కనేకల్ రహదారికి 0/0 నుంచి 12/0 వరకు 8 కిలోమీటర్ల రహదారి మెరుగుదలకు 4 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీరామ నవమి వేడుకలు.

కళ్యాణం కమనీయం వైభోగం ....

ఆనాడు శ్రీరాముడు రామరాజ్యం తెచ్చాడు

నేడు చంద్రన్న సారధ్యం లో సుపరిపాలన

బుక్కపట్నం ,కొత్త చెరువు లో శ్రీరామ నవమి వేడుకలకు

ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ

మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



కొత్తచెరువు : శ్రీరామ నవమి వేడుకలు ఆదివారం పుట్టపర్తి నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా జరిగాయి. కొత్త చెరువు, బుక్కపట్నం లో జరిగిన శ్రీరామ నవమి వేడుకలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొత్త చెరువు రామాలయం లో ,చెరువు గట్టు ఆంజనేయస్వామి దేవాలయంలో , తేరు రథోత్సవానికి ,బుక్కపట్నం లో సీతా రాముని కళ్యాణానికి మాజీ మంత్రి హాజరయ్యారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆలయానికి విచ్చేసిన మాజీ మంత్రి కి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పుట్టపర్తి నియోజవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు మాట్లాడుతూ,ఆనాడు శ్రీరాముని పాలనే నేటికీ ప్రపంచానికి ఆదర్శం అన్నారు. ఈనాడు ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో శ్రీరాముని పాలన స్ఫూర్తితో సుపరిపాలన సాగుతోందని పేర్కొన్నారు. శ్రీరాముని పాలన ప్రపంచానికి ఆదర్శ పాలనగా నిలుస్తుందని అన్నారు.భర్త శ్రీరాముడికి భార్యగా ,గృహిణిగా,పిల్లలకు మాతృమూర్తిగా , సీతదేవి ఏ విధంగా ఉండాలో సమాజానికి ఆదర్శ మహిళగా నిలిచారు. సమాజంలో అన్నదమ్ములుగా రామ్ లక్ష్మణ్, భరత శతృఘ్నులు లు ఎలా ఉంటారో చక్కటి ఉదాహరణ గా నిలుస్తారనికొనియాడారు. రాముడికి మంచి స్నేహితుడిగా ,నమ్మిన బంటు, విశ్వాస పాత్రుడిగా ఆంజనేయుడు ఒక గొప్ప వ్యక్తిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆనాటి తారక రాముడి పాలనే శ్రీరామ రాజ్యంగా సాగిందని, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన అదే స్ఫూర్తితో సాగిస్తున్నారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్త చెరువు, బుక్క పట్నం మండల టీడీపీ కన్వీనర్లు శ్రీనివాసులు ,రామకృష్ణ ,సాలెక్కగారి శ్రీనివాసులు,శివ ,నాగేంద్ర ,భాస్కర్ ,భాషా, చింతా మల్లి రెడ్డి, గంగాధర్ , బాలు, సుబ్బారెడ్డి ,వంశీ సయ్యద్ అహ్మద్,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల
# పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం : నేడు సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## టర్ఫ్ కోర్టు త్వరలో నిర్మిస్తాను

ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్

# ప్రారంభమైన రాష్ట్ర హాకీ పోటీలు.




ధర్మవరం. : పట్టణంలోని ప్రభుత్వ బాలుర క్రీడా మైదానంలో ఈ నెల ఆరవ తేదీ నుంచి 9వ తేదీ వరకు 15 వ ఏపీ స్టేట్ ఛాంపియన్షిప్ హాకీ పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు ఈ కార్యక్రమాన్ని ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. తొలుత క్రీడాకారులతో గౌరవ వందనం స్వీకరించారు. హాకీ పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా విచ్చేసిన క్రీడాకారులకు ఇరువురు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు కూడా ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యమని తెలిపారు. మన ధర్మారంలో రాష్ట్రంలోని హాకీ క్రీడా కారులను ఒక చోటికి చేర్చి పోటీ నిర్వహించడం నిజంగా గర్వించదగ్గ విషయమని నిర్వాహకులను అభినందించారు. ఊక అశ్వత్త నారాయణ మెమోరియల్ జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషించదగ్గ విషయం అని తెలిపారు. ముఖ్య అతిథులుగా మంత్రితోపాటు, చిలక మధుసూదన్ రెడ్డి, తదుపరి ఏపీ స్టేట్ ఉపాధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు సూర్య ప్రకాష్, స్టేట్ అధ్యక్షులు చానుక రాజు, స్టేట్ కార్యదర్శి హర్షవర్ధన్, స్టేట్ కోశాధికారి థామస్, సౌత్ రైల్వే ఆఫీసర్ కత్తి గీతారెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు. అనంతరం ఒకటవ రోజు జరిగిన హాకీ పోటీలు వివరాలను నిర్వాహకులు తెలుపుతూ చిత్తూర్-కాకినాడ తరపడగా 10 గోల్తో కాకినాడ విజయం, ప్రకాశం-నంద్యాల తలపడగా ఐదు గోల్తో ప్రకాశం విజేత, విశాఖపట్నం-శ్రీకాకుళం తో తలపడగా శ్రీకాకుళం 3.2 గోల్తో విజేత, అన్నమయ్య-మాన్యం తలపడగా అన్నమయ్య 5 గోల్తో విజేత, తిరుపతి-నెల్లూరు తలపడగా తిరుపతి ఐదు కోల్ తో విజేత, అనకాపల్లి-వెస్ట్ గోదావరి తలపడగా రెండు గోల్తో అనకాపల్లి విజేత, కడప-కర్నూలు తలపడగా 12 గోలుతో కడప విజేత గా నిలిచారు. ఈ హాకీ పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా 22 టీములకు 440 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగిందని తెలిపారు. మొదటిరోజు హాకీ పోటీలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయ సహకారాల అందించిన అందరికీ కూడా వారు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల
# పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్

పుట్టపర్తి, : నేడు సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో ఉదయం 9 .30గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో
# ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ పి.జగదీష్

జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీసీతారాముల వారి కళ్యాణోత్సవ కార్యక్రమం

ఆనందోత్సవాల మధ్య వైభవంగా కొనసాగిన శ్రీరామ నవమి వేడుకలు



అనంతపురం క్రైం : అనంతపురం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లోని శ్రీ కోదండ రామాలయంలో ఈరోజు శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి,జిల్లా ఎస్పీ పి.జగదీష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా... స్వామి వార్ల పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు దేవతా మూర్తులకు సమర్పించారు,జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి దంపతులు శ్రీ సీతారాముల వారికి కళ్యాణం జరిపారు,జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో ప్రశాంతంగా జీవించాలని ఎస్పీ శ్రీ సీతారాముల స్వామి వార్లను వేడుకున్నారు.శ్రీ సీతారాముల వారి కళ్యాణం తర్వాత భారీ ఎత్తున జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశులు, సి.ఐ లు ధరణీకిశోర్, హేమంత్ కుమార్ , శేఖర్, జయపాల్ రెడ్డి, ఆర్ ఐ లు మధు, జిల్లా పోలీసు కార్యాలయం ఏఓ రవిరాంనాయక్, బి సూపరింటెండెంట్ ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ ,సూర్యకుమార్, లక్ష్మీనారాయణ, ఆనంద్, సరోజ, శ్రీ కోదండ రామాలయం కమిటీ సభ్యులు గాండ్ల హరినాథ్ , నాగరాజు, లింగమయ్య, పలువురు ఆర్ ఎస్ ఐ లు, రిటైర్డ్ పోలీసు అధికారులు, పోలీసు కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## పల్లెలసాంస్కృతిసాంప్రదాయాలకు
# ప్రతీక ఎద్దుల పందాలు .

శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న మంత్రి సవితమ్మ .

ఎడ్ల పందెంలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసిన మంత్రి సవితమ్మ .



పెనుకొండ : శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం తెలుగుదేశం పార్టీ యువ నాయకులకు నిమ్మల శ్రీధర్ గారు పట్టణంలో మరువ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ఎడ్ల పందాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా మంత్రి సవితమ్మ హాజరయ్యారు. ముందుగా ఆంజనేయస్వామి దేవాలయం నందు ఆలయంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించిన మంత్రి సవితమ్మ గారు. అనంతరం గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 25,000,రెండవ బహుమతి 15,000 మూడవ బహుమతి 10,000 మంత్రి సవితమ్మ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం మంత్రి సవితమ్మ మాట్లాడుతూ మానవుల జీవితానికి అత్యంత సన్నిహితంగా మెలిగిన అవతారం రామావతారం అని, తండ్రి మాట జవదాటని కుమారుడిగా సత్య ధర్మ పాలకుడిగా ,ప్రజలందరికీ ఆరాధ్యుడైన శ్రీరాముని జీవితం ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి అన్నారు. పల్లెల సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక ఎద్దుల పంద్యాలు అని మంత్రి సవితమ్మ అన్నారు.. ఈ కార్యక్రమంలో అధికారులు పలువురుకూటమి నాయకులు కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జరిగిన
# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు



ధర్మవరం. : పట్టణంలోని తేరు బజారులో గల వాసవి కళ్యాణ మండపంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ఆర్యవైశ్య సంఘం, ఆలయ కమిటీ, ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవి మహిళా మండలి వారిచే అత్యంత వైభవంగా సాంప్రదాయ పద్ధతిలో జరుపుకున్నారు. ఉభయ దాతలుగా వసంతలక్ష్మి కలవల బద్రీనాథ్ గుప్తా లు వ్యవహరించడం జరిగింది. అర్చకులు నారాయణమూర్తి, చంద్రశేఖర్ శర్మ, విశ్వనాధ్, శ్రీనాథ్ లు వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ కళ్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నింటా ఆదర్శం ఆ శ్రీరామ చంద్రుడు

ఆ చల్లని చంద్రుని దీవెనలు అందరికీ ఉండాలి

శ్రీరామ నవమి వేడుకల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత ఆకాంక్ష

శ్రీహరిపురంలో శ్రీ సీతారాముల కళ్యాణం జరిపించిన పరిటాల కుటుంబం

నసనకోట ఆంజనేయస్వామి దేవాలయంలో జరిగిన

సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత





రాప్తాడు : పితృ వ్యాఖ్య పరిపాలనలో, వ్యక్తిత్వంలో, కుటుంబ వ్యవస్థలో, విలువలతో కూడిన సమాజాన్ని స్థాపించడంలో ఇలా అన్నింటా శ్రీరామ చంద్రుడు ఆదర్శప్రాయులని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా రామగిరి మండలం శ్రీహరిపురం గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా సాగింది. పరిటాల కుటుంబం స్వయంగా ఆ సీతా రాముల కళ్యాణాన్ని జరిపించారు. వేదమంత్రాల సాక్షిగా జరిగిన ఈ కళ్యాణాన్ని ఎమ్మెల్యే సునీతతో పాటు వందలాది మంది భక్తులు, టీడీపీ నాయకులు వీక్షించారు. కళ్యాణం అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. అనంతరం నసనకోట ఆంజనేయస్వామి దేవాలయంలో జరిగిన సీతారాముల కళ్యాణానికి కూడా హాజరయ్యారు. అక్కడ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి.. మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ సీతా రాముల కళ్యాణాన్ని జరిపించడం, వీక్షించడం తమ అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. ఆ రామచంద్రుని కృప కటాక్షాలు రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఆయన పరిపాలన సాగినట్టే.. ఎన్డీఏ ప్రభుత్వ పాలన కూడా సాగుతోందని ఆమె అన్నారు...

## శ్రీరామ నవమి సందర్భంగా
# పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు



ధర్మవరం. : శ్రీరామనవమి పండుగ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పట్టణంలోని పోతుకుంట శ్రీరామ దేవాలయం, రాంనగర్ లోని శ్రీరామ దేవాలయం, గొట్లూరు గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులను పొందారు. ఆయా ఆలయ కమిటీ సభ్యుల వారు చిలకముకు ఘన స్వాగతం పలికారు.అనంతరం నియోజకవర్గ ప్రజలందరికీ కూడా శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కన్నులపండువగా శ్రీ సీతారాముల కళ్యాణం

హాజరైన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ దంపతులు



అనంతపురం, : శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ దంపతులు హాజరయ్యారు. ఆదివారం అనంతపురం రెవెన్యూ సొసైటీ మరియు రెవెన్యూ అసోసియేషన్, రెవెన్యూ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని కృష్ణ కళామందిర్ లో ఉన్న శ్రీ సీతారాముల దేవాలయంలో జిల్లా కలెక్టర్ దంపతుల చేతుల మీదుగా శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికుమార్, అనంతపురం రెవెన్యూ సొసైటీ మరియు రెవెన్యూ అసోసియేషన్, రెవెన్యూ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు కుల్లాయప్ప, గౌని సంజీవరెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి, దివాకర్, భరత్, సంజీవ రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరమునకు విశేష స్పందన..

శ్రీ షిరిడి సాయిబాబా సేవా సమితి.



ధర్మవరం. : పట్టణములోని పుట్టపర్తి రోడ్ సాయి నగర్ లో గల శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల మెగా వైద్య శిబిరమునకు విశేష స్పందన రావడం జరిగిందని సాయిబాబా సేవా సమితి అధ్యక్షులు వీరనారాయణ, కార్యదర్శి రామలింగయ్య, ఉపాధ్యక్షులు డిసి నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరం శ్రీ షిరిడి సాయిబాబా సేవా సమితి ధర్మవరం, పుష్పగిరి కంటి ఆసుపత్రి, కడప వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. కంటి డాక్టర్లు వచ్చిన రోగులకు కంటి వైద్య చికిత్సలను అందించడం జరిగిందన్నారు. అనంతరం ఈ శిబిరంలో 70 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. కంటి ఆపరేషన్లు పరీక్షలు పూర్తిగా ఉచిత ఆరోగ్య సేవా కార్యక్రమం కింద నిర్వహించినట్లు తెలిపారు. పిల్లలు, పెద్దలు, వృద్ధులకు వైద్య నిపుణులచే కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఉచిత రవాణా ఖర్చులు, ఉచితంగా ఆపరేషన్లు, ఉచిత వశతి, ఉచిత భోజనాలు కూడా కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాన్ని మా శిరిడి సాయిబాబా కళ్యాణ మండపంలో నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షిరిడి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# డబుల్ ధమాకా



ప్రేక్షకులకు డబుల్ ధమాకా ఇవ్వనున్నారు హీరోయిన్ వైష్ణవీ చైతన్య. ఆమె నటిస్తున్న తాజా చిత్రం 'జాక్'లో ఆమె తొలిసారి ద్విపాత్రాభినయం చేస్తుండటం విశేషం. తెలుగమ్మాయి అయిన వైష్ణవీ చైతన్య కెరీర్ ప్రారంభంలో 'లవ్ ఇన్ 143 అవర్స్', 'ది సాఫ్ట్‌వేర్ డెవలపర్', 'అరెరే మానస', 'మిస్సమ్మ' వంటి షార్ట్ ఫిల్మ్స్ చేశారు.ఆ తర్వాత 'అల వైకుంఠపురములో', 'వరుడు కావలెను' చిత్రాల్లో అతిథి పాత్రల్లో నటించిన ఆమె 'బేబీ'(2023) మూవీతో హీరోయిన్‌గా మారారు. సాయి రాజేశ్ దర్శకత్వం వహించిన ఈ మూవీ సూపర్ హిట్‌గా నిలిచి, రూ.100 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఈ మూవీతో ఆడియన్స్ లో బోలెడంత క్రేజ్ సొంతం చేసుకున్న వైష్ణవీ చైతన్య ఆ తర్వాత వరుస అవకాశాలతో దూసుకెళుతున్నారు. తాజాగా సిద్ధు జొన్నలగడ్డకి జోడీగా ఆమె నటిస్తున్న చిత్రం 'జాక్'. 'బొమ్మరిల్లు' భాస్కర్ దర్శకత్వంలో బీవీఎస్ఎన్ ప్రసాద్, బాపినీడు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 10న విడుదల కానుంది. ఈ మూవీలో ఆమె ఫస్ట్ టైమ్ ద్విపాత్రాభినయం చేశారు. అదేవిధంగా '90 ఏ మిడిల్ క్లాస్ బయోపిక్' వెబ్ సిరీస్‌కి సీక్వెల్‌గా రూపొందుతున్న సినిమాలో ఆనంద్ దేవరకొండకి జోడీగా నటిస్తున్నారు వైష్ణవి. సితార ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ ఈ సినిమాని నిర్మిస్తున్నారు.

# ఆ స్టార్ హీరోయిన్‌తో ప్రభాస్ పెళ్లి.. నిజంగానే జరిగితే?



టాలీవుడ్‌లో రెబల్ స్టార్ పెళ్లి గురించి చర్చ ఇప్పటి నుంచి మొదలైంది కాదు. గత పదేళ్లుగా ఏదో ఒక సందర్భంలో ప్రభాస్ పెళ్లి ముచ్చట వినిపిస్తూనే ఉంటుంది. అలా మరోసారి ఇటీవలే ప్రభాస్ పెళ్లి లొల్లి మొదలైంది. ఓ ప్రముఖ వ్యాపారవేత్త కూతురిని ఆయన పెళ్లాడబోతున్నారని టాక్ వచ్చింది. కానీ ఈ విషయంపై ఆరా తీస్కే అదంతా ఒట్టి పుకారే తేలిపోయింది. ఈ విషయంపై ఆయన టీమ్ సైతం స్పష్టమైన సమాధానం ఇచ్చింది. అవన్నీ ఫేక్ వార్తలేనని కొట్టిపారేసింది.ఇక ప్రభాస్ అన్న పెళ్లి ముచ్చట వచ్చినప్పుడల్లా ఆ స్టార్ హీరోయిన్ పేరు కూడా వినిపిస్తుంది. ఎందుకంటే వీరిద్దరు జంటగా పలు సూపర్ హిట్ మూవీల్లో నటించారు. ఆమె మరెవరో కాదు.. టాలీవుడ్ అభిమానులు స్వీటీ అని పిలుచుకునే అనుష్క శెట్టి. వీరిద్దరూ పెళ్లి చేసుకుంటే చూడాలని ఎంతోమంది సినీ ప్రియులు ఎదురు చూస్తూనే ఉన్నారు. కానీ ఇదేది అంత ఈజీగా అయ్యే పనిలా మాత్రం కనిపించడం లేదు.అందుకే ఓ నెటిజన్ వినూత్న ఆలోచనతో ఓ వీడియోను రూపొందించాడు. అది చూస్తే ఈ జంట ఇంత చూడముచ్చటగా ఉన్నారా? అంటూ కామెంట్స్ చేయకుండా ఉండలేరు. అంతలా ఎడిట్ చేసిన ఓ నెటిజన్ ఆ వీడియోను ట్విటర్‌లో పోస్ట్ చేశాడు. ఇంతకీ ఆ వీడియో ఏంటో చూసేద్దాం పదండి.నెటిజన్ ఎడిట్ చేసిన ఫోటోలతో ప్రభాస్- అనుష్క శెట్టికి పెళ్లైనట్లు ఊహించుకుని ఓ వీడియోను రూపొందించాడు. పెళ్లి మాత్రమే కాదు.. ఈ జంటకు పిల్లలు పుడితే ఎలా ఉంటారో కూడా ఊహించి మరీ ఫోటోలు ఎడిట్ చేసిన తీరు అభిమానులను ఆకట్టుకుంటోంది. అలా ఎడిట్ చేసిన ఫోటోలు చూస్తే ప్రభాస్- అనుష్క జోడీ టాలీవుడ్‌లో సూపర్ హిట్‌గా నిలవడం ఖాయంగా కనిపిస్తోంది. ఇంకెందుకు ఆలస్యం ఆ ఫోటోలు మీరు కూడా చూసి ఊహల్లో విహరించండి.



# 'అఖండ 2' లో ఆ హీరోయిన్ లేదట!




నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం మాస్ చిత్రాల దర్శకుడు బోయపాటి శ్రీను డైరెక్షన్‌లో 'అఖండ 2 %-% తాండవం' మూవీలో నటిస్తున్నాడు. ఇప్పటికే ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అయితే, ఈ సినిమాకు సంబంధించి రోజుకో వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. తాజాగా ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ విద్యా బాలన్ ఓ కీలక పాత్రలో నటించబోతుందని తెలుస్తోంది.అయితే, ఈ వార్తపై విద్యా బాలన్ టీమ్ క్లారిటీ ఇచ్చింది. ఈ సినిమాలో విద్యా బాలన్ నటించడం లేదని.. ఆమెకు 'అఖండ 2'తో ఎలాంటి సంబంధం లేదని క్లారిటీ వచ్చేసింది. దీంతో విద్యా బాలన్ అఖండ 2లో నటిస్తుందనే వార్త కేవలం రూమర్ అని తేలిపోయింది.గతంలో బాలయ్య నటించిన ఎన్టీఆర్ బయోపిక్ మూవీలో విద్యా బాలన్ నటించిన సంగతి తెలిసిందే. వారిద్దరి మధ్య కెమిస్ట్రీ ప్రేక్షకులను మెప్పించడంతో, ఇప్పుడు అఖండ 2లో ఆమె నటిస్తుందనే వార్త చక్కర్లు కొట్టింది. ఇక అఖండ 2లో యంగ్ బ్యూటీ సంయుక్త మీనన్ కీలక పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా షూటింగ్‌ను మే నెలాఖరు వరకు ముగించాలని చిత్ర యూనిట్ భావిస్తోందట.

# రష్మిక అక్కడ బుక్ అయ్యింది!



నేషనల్ క్రష్ రష్మిక ప్రస్తుతం ఎలాంటి ఫామ్‌లో ఉందో అందరికీ తెలిసిందే. వరుసగా పాన్ ఇండియా చిత్రాలు.. స్టార్ హీరోల సరసన ఆఫర్లతో ఈ బ్యూటీ ఏ హీరోయిన్ పోటీ పడలేనంతగా దూసుకుపోతుంది. పుష్ప-2 గ్రాండ్ సక్సెస్, ఛావా సెన్సేషన్.. ఇలా బ్యాక్ టు బ్యాక్ నేషనల్ స్థాయిలో తన సత్తా చాటుకుంది ఈ బ్యూటీ. అయితే, ఇప్పుడు మాత్రం రష్మికకు బ్యాడ్ టైమ్ ఎదురైందని చెప్పాలి.టాలీవుడ్‌లో తప్పించుకున్న రష్మిక బాలీవుడ్ దగ్గర బుక్ అయ్యింది. హీరో నితిన్ నటించిన 'రాబిన్‌హుడ్' మూవీ ఇటీవల రిలీజ్ అయ్యి యావరేజ్ రిజల్ట్‌ను రాబడుతోంది. ఇక ఈ సినిమాలో తొలుత రష్మిక హీరోయిన్‌గా ఓకే చెప్పింది. కానీ, కొన్ని కారణాల వల్ల ఆ ఛాన్స్ శ్రీలీలకు వెళ్లింది. ఈ సినిమాలో ఆమె పాత్రపై సోషల్ మీడియాలో చాలా నెగెటివిటీ వస్తుంది. దీంతో రష్మిక ఈ సినిమా చేయకపోవడం చాలా మంచిదయ్యిందని అందరూ అనుకున్నారు.కానీ, బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ సరసన 'సికందర్' సినిమాలో నటించిన రష్మిక, అక్కడ మాత్రం ఫ్లాప్‌ను మూటగట్టుకుంది. భారీ అంచనాలతో రిలీజ్ అయిన సికందర్ చిత్రానికి ప్రేక్షకుల నుంచి నెగిటివ్ రెస్పాన్స్ దక్కింది. దీంతో ఈ సినిమాలో నటించినందుకు రష్మిక బుక్ అయ్యిందంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు. ఏదేమైనా సౌత్‌లో ఫ్లాప్ తప్పించుకున్న ఈ బ్యూటీ, నార్త్‌లో తప్పించుకోలేకపోయింది.

# పూజా హెగ్డే అద్భుతమైన ఫ్యాషన్

పూజా హెగ్డే పరిశ్రమలోని అత్యంత స్టైలిష్ నటీమణులలో ఒకరు, ఆమె తన పాపము చేయని ఫ్యాషన్ ఎంపికలతో అందరినీ ఆకట్టుకుంటుంది పూజా హెగ్డే పరిశ్రమలోని అత్యంత స్టైలిష్ నటీమణులలో ఒకరు, ఆమె పాపము చేయని ఫ్యాషన్ ఎంపికలతో అందరినీ నిరంతరం ఆకట్టుకుంటుంది. ఆమెకు తాజా ట్రెండ్‌ల పట్ల ఆసక్తి ఉంది మరియు ప్రతి దుస్తులను చక్కదనం మరియు చక్కదనంతో ఎలా తీసుకెళ్లాలో ఆమెకు తెలుసు. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహించిన తమిళ రొమాంటిక్ యాక్షన్ చిత్రం రెట్రోలో పూజా రాబోయే పాత్ర కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. స్టోన్ బెంచ్ క్రియేషన్స్ మరియు 2 ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించిన ఈ చిత్రంలో సూర్య మరియు పూజ ప్రధాన పాత్రల్లో నటించారు, ఇది తెరపై ఉత్తేజకరమైన కొత్త జంటగా నిలుస్తుంది. ఇటీవల, పూజా హెగ్డే తన అద్భుతమైన ఆధునిక ఫోటోషూట్‌లతో అలలు సృష్టిస్తోంది, సమకాలీన శైలితో సొగసును అప్రయత్నంగా మిళితం చేస్తుంది. ఆమె ఫోటోలు సొగసైన గౌన్ల నుండి సాధారణ వీధి దుస్తుల వరకు విస్తృత శ్రేణి చిక్ మరియు ట్రెండీ దుస్తులను ప్రదర్శిస్తాయి, ప్రతి లుక్ ఆమె అసాధారణమైన ఫ్యాషన్ సెన్స్‌ను ప్రతిబింబిస్తుంది. మినిమలిస్ట్ స్టైల్స్‌లో పోజులిచ్చినా లేదా బోల్డ్, వైబ్రెంట్ కలర్స్‌లో పోజులిచ్చినా, పూజా ఫోటోలు అధునాతనత మరియు సౌలభ్యాన్ని సంపూర్ణంగా సమతుల్యం చేస్తాయి. ఆమె ప్రకాశవంతమైన చిరునవ్వు, దోషరహిత మేకప్ మరియు పర్ఫెక్ట్‌గా స్టైల్ చేసిన జుట్టు ప్రతి దుస్తులకు పూర్తి చేస్తాయి, ఆమెను నిజమైన ఫ్యాషన్ ఐకాన్‌గా పటిష్టం చేస్తాయి. ప్రతి ఫోటోషూట్‌తో, పూజా తన తాజా మరియు బహుముఖ శైలితో తన అభిమానులను మరియు ఫ్యాషన్ ఔత్సాహికులను ప్రేరేపిస్తూనే ఉంది.



# ఓటీటీలోకి 'ఛావా'.. 800 కోట్లు రాబట్టిన సెన్సేషనల్ మూవీ



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న 'పుష్ప2'తో బ్లాక్ బాస్టర్ హిట్ అందుకున్న సంగతి తెలిసిందే. ఆ తర్వాత హిందీలో 'ఛావా' చిత్రంతో మరో బ్లాక్ బాస్టర్ హిట్‌ను సొంతం చేసుకుంది. ఛత్రపతి శివాజీ మహరాజ్ కొడుకు ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవితం ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రం 2025 ఫిబ్రవరి 14న కేవలం హిందీలోనే గ్రాండ్ గా విడుదలైంది. బాలీవుడ్ స్టార్ హీరో, కత్రినా కైఫ్ భర్త విక్కీ కౌషల్ ఈ చిత్రంలో శంభాజీ పాత్రను పోషించారు. రష్మిక మందన్న శంభాజీ భార్య యేసుబాయ్ బోన్స్లే పాత్రలో నటించి మెప్పించింది. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంతో విక్కీ కౌషల్ నట విశ్వరూపాన్ని చూపించారు. ఆయన కెరీర్ లో ఇది చెప్పుకోదగిన చిత్రంగా మిగిలిపోయింది. శంభాజీ పాత్రకు సరిగ్గా సరిపోవడమే కాకుండా.. యాక్షన్ సీన్లలోనూ దుమ్ములేపాడు విక్కీ కౌషల్. మరోవైపు రష్మిక మందన్న కూడా తన పాత్రకు ప్రాణం పోసింది. ఇలా ఇద్దరూ కలిసి మొఘల్ కాలాన్ని కళ్లకు కట్టినట్టు చూపించారు. అయితే ఈ చిత్రానికి నార్త్ లోని ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభించింది. అంతే కాదు బాలీవుడ్ ఇండస్ట్రీలోనే ఈ చిత్రం 13వ హ్యయేస్ట్ గ్రాసింగ్ ఇండియన్ ఫిల్మ్ గా రికార్డు క్రియేట్ చేసింది. మరోవైపు హ్యయేస్ట్ గ్రాస్ వసూల్ చేసిన 8వ హిందీ చిత్రంగానూ రికార్డు నెలకొల్పింది.దెబ్బకొట్టిన సికందర్.. దారుణంగా ఛావా వసూళ్లు, విక్కీ కౌశల్ మూవీకి ఎన్ని కోట్లంటే?" ఇలా ఛావా చిత్రానికి చాలానే విశేషాలు దక్కాయి. నార్త్ లో ఊహించిన దానికంటే అత్యధికంగా వసూళ్లు, రెస్పాన్స్ రావడం, పైగా ఛత్రపతి శివాజీ కొడుకు శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర కావడంతో తెలుగు రాష్ట్రాల్లోనూ మార్చి 7న గ్రాండ్ విడుదల చేశారు. ఇక్కడా దుమ్ములేపిందీ చిత్రం. అయితే తాజాగా ఈ చిత్రం ఓటీటీలో కూడా విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఈ చిత్రం డిజిటల్ రైట్స్ ను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. కాగా తాజాగా ఓటీటీ రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేశారు. ఏప్రిల్ 11 నుంచి ఆడియెన్స్ కు అందుబాటులోకి రానుంది. ఈ చిత్రాన్ని యష్ రాజ్ ఫిల్మ్స్ పంపిణీ చేసింది. తెలుగు వెర్షన్ హక్కులను గీతా ఆర్ట్స్ ఏపీ, తెలంగాణలో పంపిణీ చేసింది. తెలుగు వెర్షన్ బ్రహ్మండమైన విజయాన్ని సాధించడంతో ఇక ఓటీటీలోనూ ఈ సినిమా ఏ రేంజ్ లో వ్యూయర్ షిప్ ను అందుకుంటుందో వేచి చూడాలి. ఇక ఛావా చిత్రం తెలుగులో ఇప్పటికీ వసూళ్లను అందుకుంటూనే ఉంది. ఇప్పటి వరకు ఏపీ, తెలంగాణలో కలిసి రూ.16 కోట్ల గ్రాస్ వసూల్ చేసింది. ఇక రూ.140 కోట్ల బడ్జెట్ తో రూపొందించిన ఈ చిత్రానికి బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్లు అందాయి. వరల్డ్ వైడ్ గా 45 రోజులుగా వసూళ్లు అందుకుంటూనే ఉందీ చిత్రం. ఇప్పటి వరకు రూ.790 కోట్ల వరకు గ్రాస్ వసూల్ చేసి ఆశ్చర్యపరిచింది. ఈ హిస్టారికల్ యాక్షన్ ఫిల్మ్ కు ఆస్కార్ విన్నర్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు.

# మరో స్పెషల్ సాంగ్‌లో తమన్నా



మిల్కీ బ్యూటీ తమన్నా ప్రస్తుతం 'ఓదెల 2' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో ఆమె పాల్గొంటూ సందడి చేస్తుంది. ఇక ఈ సినిమాతో బాక్సాఫీస్ దగ్గర మరోసారి మంచి విజయాన్ని అందుకోవాలని ఆమె అభిమానులు కోరుతున్నారు. ఇక ఈ బ్యూటీ బాలీవుడ్‌లోనూ తన క్రేజ్‌ను చూపిస్తోంది.ఇప్పటికే బాలీవుడ్ ప్రేక్షకులను పలు చిత్రాల ద్వారా ఆకట్టుకున్న తమన్నా, అక్కడ స్పెషల్ సాంగ్స్‌తోనూ ఇంప్రెస్ చేస్తుంది. 'స్త్రీ-2' చిత్రంలో తమన్నా 'ఆజ్ కి రాత్' స్పెషల్ సాంగ్ ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేసిందో అందరికీ తెలిసిందే. కాగా, ఇప్పుడు మరో సినిమాలో స్పెషల్ సాంగ్ చేసేందుకు ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అజయ్ దేవ్గన్ హీరోగా నటిస్తున్న 'రైడ్-2'లో ఓ స్పెషల్ సాంగ్‌లో తమన్నా డ్యాన్స్ చేయనుంది. ఈ పాటలో హనీ సింగ్ కూడా ఉంటారని తెలుస్తోంది.ఇక ఈ పాటను ప్రమోషనల్ సాంగ్‌గా తెరకెక్కించనున్నారు. ఈ సినిమాకు ఈ పాట మరింత బూస్ట్ ఇస్తుందని చిత్ర యూనిట్ భావిస్తోందట. ఈ సినిమాను వేసవి కానుకగా మే 1న గ్రాండ్ రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ సిద్ధమవుతోంది.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com